# హజ్రత్ మసీహ్ మౌవూద్
# అలైహిస్సల్లాం
# రచనల విశిష్ట సంకలనం

**అనువాదము**

ఖీ॥ శే॥ షేఖ్ అబ్దున్నబీ కుక్నూరు (ఖమ్మం)

**ప్రచురణ**

నజారత్ నష్రో ఇషాఅత్
సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

SELECTED VERSES FROM
THE WRITINGS OF
THE PROMISED MESSAIAH ALAIHISSALAM

(Hadhrat Maseeh Moud Alaihissalam Rachanala Vishishta Sankalanam)
IN TELUGU

Telugu Translation
Late Mr. Shaikh Abdunnabi Kuknooru (Khammam)
Revised By
Hafiz Syed Rasool Niyaz

| | |
|---|---|
| Ist Edition | : 1989 |
| II Edition | : 2018 |
| Copies | : 1000 |
| Printed at | : Fazl-e-Umar Printing Press Qadian |
| Published by | : Nazarat Nashr-o-Isha'at,<br>Sadr Anjuman Ahmadiyya Qadian<br>Dist: Gurdaspur, Punjab, India,143516 |

**ఇతర వివరాలకు సంప్రదించగలరు**
www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No: 1800-3010-2131

**సూచన:** హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ "మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనల విశిష్ట సంకలనం" విశ్వవ్యాప్త అహ్మదియ్య సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భమున క్రీ.శ. 1989 సం॥లో ప్రచురించబడెను. ఇప్పుడు అవసరమున్నందున ఈ పుస్తకము రెండవసారి ముద్రించబడుచున్నది. ***ప్రకాశకులు***

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ

కలిమా తయ్యిబహ్ لَآ اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ (పవిత్ర వాఖ్యము) పట్ల, అభిమానాన్ని ప్రకటిస్తున్నందుకు మూర్తిమంతమైన 'బిలాల్' (1) స్ఫూర్తితో ఈ రోజులలో కూడా బాధలను అనుభవిస్తూ, ప్రాణార్పణం చేస్తున్న అహ్మదీ ముస్లిముల తరపున విశ్వవ్యాప్త అహ్మదియ్య సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భమున కానుక ఇది.

(1) పవిత్రుడైన ముహమ్మద్ ప్రవక్త (అల్లాహ్ అతనికి శాంతిని, ఆశీస్సులను ప్రసాదించు గాక) సహచరులలో ఒకడు బిలాల్. (భగవదనుగ్రహం అతనికి ప్రాప్తించుగాక) అతడు ఇస్లాంను స్వీకరించినందుకు అనేక చిత్రహింసలకు గురి అయినాడు. ప్రాణ త్యాగానికైనా అతడు సిద్ధపడినాడు కాని సమైక్య భగవత్తత్వాన్నీ, తన విశ్వాసాన్ని విడనాడలేదు.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ          وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

# ప్రకాశకుల విజ్ఞప్తి

అహ్మదియ్య సంఘ స్థాపకులు హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం మన ప్రియతమ నాయకులు జగత్ ప్రవక్త ఖాతముల్ అన్బియా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక వీర కుమారులు. వారిని అల్లాహ్ తఆలా ఈ కాలములో మానవ జాతి మార్గదర్శనము కొరకు మసీహ్ మౌవూద్, ప్రస్తుత కాలపు ఇమామ్ స్థాయిలో పంపెను.

వారు తమ అవతరణ తరువాత ఇస్లాం సహాయ, సహకారములో గొప్ప విప్లవము తమ కలముతో ప్రారంభించినారు. కనుక అల్లాహ్ తఆలా వారిని ఆకాశం నుండి గొప్ప రచయిత (సుల్తానుల్ ఖలమ్) అను బిరుదుతో సత్కరించెను. వారి రచనలు ప్రపంచములో మహా గొప్ప విప్లవాన్ని సృష్టించినాయి. అవి ఇస్లాం ప్రపంచములో ఒక నూతన జీవితమును పుట్టించినవి. తద్వారా వాడిపోయిన ముస్లిముల ముఖములలో కాంతి వికసించడం మొదలైనది.

క్రీ.శ.1889 సం॥లో ఇస్లాం పునరుజ్జీవ ఆకాశ ఉద్యమం ప్రపంచములో అధికారికంగా మొదలైనది. నిజమైన ఇస్లాంనకు ప్రతీక అయిన, విశ్వసనీయ అహ్మదియ్య సంఘమును హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాపించిరి. క్రీ.శ.1989 సం॥లో విశ్వవ్యాప్త అహ్మదియ్య సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భమున అహ్మదియ్య సంఘ

స్థాపకుల రచనల విశిష్ట పంక్తుల అనువాదము ప్రపంచ వివిధ భాషలలో ప్రచురించబడెను.

మన ప్రియతమ ఇమామ్ సయ్యిద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అనుమతి, ఆమోదముతో జమాఅత్ సభ్యుల శిక్షణ అవసరము దృష్ట్యా ప్రచురణ విభాగము ఖాదియాన్ ప్రజల మేలు కొరకు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విశిష్ట పంక్తులను రెండవ సారి ముద్రించుచున్నది. అల్‌హందులిల్లాహ్.

గతములో కీ॥శే॥ గౌ॥ షేఖ్ అబ్దున్నబీ గారు దీనిని అనువదించగా ఇప్పుడు రివ్యూ కమిటి ఆధ్వర్యములో హాఫిజ్ సయ్యిద్ రసూల్ నియాజ్ గారు సవరణలు చేయగా, గౌ॥ షేఖ్ ఇబ్రాహీమ్ నాసిర్, జావేద్ అహ్మద్ గార్లు పునఃపరిశీలించి ప్రూఫ్ రీడింగ్ చేసిరి. అల్లాహ్ తఆలా వారందరికి మంచి ప్రతిఫలము నొసంగుగాక!. గతములో ఈ పుస్తకము పేరు **'దైవ నిర్దేశాన్ని అనుసరించి అవతరించిన ప్రవక్త రచనల నుంచి ఏర్చికూర్చిన సూక్తులు'** గా యుండెను. ప్రస్తుతం దీని పేరు **'హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనల విశిష్ట సంకలనం'** అని పెట్టబడినది.

ఈ పుస్తకమును అల్లాహ్ తఆలా అన్ని విధాలా లాభదాయకము చేయుగాక! హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పవిత్ర రచనలతో సరియైన రీతిలో మనమందరము ఉపయోగపడుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

**హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్**
**నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్**

# విషయ సూచిక


| క్రమ సం. | శీర్షికలు | పుట |
|---|---|---|
| 1. | తొలిపలుకులు | IX |
| 2. | అల్లాహ్ మహోన్నతుడు | 1 |
| 3. | దైవ సాక్షాత్కారం | 2 |
| 4. | తన పట్ల విశ్వాసమున్న దాసులతో అల్లాహ్ వ్యవహారం | 2 |
| 5. | పవిత్రుడైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం | 6 |
| 6. | పవిత్ర ఖుర్ఆన్ | 15 |
| 7. | ప్రకాశనం | 19 |
| 8. | మా సిద్ధాంతాలు | 22 |
| 9. | హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశయం | 23 |
| 10. | సంఘస్థాపనోద్దేశాలు, ఉపదేశములు | 25 |
| 11. | అహ్మదియ్య సంఘ భవిష్యత్తు | 33 |
| 12. | అంతిమ విజయం | 34 |
| 13. | ఆత్మ | 34 |
| 14. | మృత్యువు అనంతరం జీవనం | 35 |
| 15. | ప్రపంచ మతాలు | 36 |
| 16. | పాపం | 36 |
| 17. | మోక్షం | 37 |
| 18. | అల్లాహ్ ఆశయం కోసం తపస్సు (ధర్మ యుద్ధం) | 38 |

| క్రమ సం. | శీర్షికలు | పుట |
|---|---|---|
| 19. | ప్రార్థనలు | 40 |
| 20. | మానవ జాతి పట్ల దయ | 40 |
| 21. | దేవదూతలు | 41 |
| 22. | యాజూజ్ మాజూజ్‌ల నిజస్వరూపం | 42 |
| 23. | కాంతి ఋతువు | 43 |


❖❖❖

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ
نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ

# తొలి పలుకులు

భగవత్ప్రేరేపితుడైన హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ (1835-1908) అవతరించి నూరేండ్లు గడిచినవి. భగవంతుడే స్వయంగా స్థాపించిన అహ్మదియ్య సంఘం శతాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో ఒక భాగంగా ఆయన రచనలను కొన్నింటిని ఏర్చికూర్చి అందిస్తున్నది.

వైరుద్ధ్యాలనూ, ద్వేషాలనూ, వ్యతిరేకతలనూ ఎదుర్కొంటూ ఈ సంఘం ప్రపంచంలోని అన్ని ప్రాంతాల్లోనూ సత్వరాభివృద్ధిని సాధిస్తూ వస్తున్నది. ఇప్పటికే 114 (ఇప్పుడు 210) దేశాల్లో ఇది వ్యవస్థితమై యధార్థమైన ఇస్లాం వాణిని విస్తరింపజేస్తున్నది. హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ప్రవచనాలను చక్కగా అర్థం చేసుకోవడానికి అహ్మదీయుల సందేశాన్నీ, విలువలనూ, కార్యక్రమాలనూ చక్కగా అర్థం చేసుకోవడమే సరియైన మార్గం. సత్యాన్వేషకునికి కలిగే సంశయాలను తీర్చుకోవాలంటే మహమ్మదీయ మసీహ్ రచనలను నిష్పాక్షికంగా పరిశీలించటమే ఉత్తమ మార్గం.

ఆయన రచనల్లోని కొన్ని భాగాలను మేము ఇక్కడ పొందు పరుస్తున్నాము. ఇవి పద్యాల్లోను ఉన్నవి, గద్యాల్లోను ఉన్నవి. మానవుని శ్రేయస్సుకు సంబంధించిన అనేకాంశాలపై వెలుగులను ప్రసరిస్తున్నవి. వాగ్దత్త మసీహ్ వ్రాసిన ఎనభై పుస్తకాలను ఈ విభాగాల కిటికీ నుంచి క్లుప్తంగానైనా అధ్యయనం చేసే పాఠకుడు విజ్ఞానాన్ని, మహిత ప్రభావాన్ని

బహుముఖీనంగా పొందగలుగుతాడని మా విశ్వాసం.

సంపాదక వర్గం ఇంగ్లీషు అనువాదాన్ని మూలానికి అనుగుణంగా రూపొందించింది. ఇతర భాషానువాదాలు కూడ ఈ ప్రమాణాలను పాటిస్తాయని నమ్ముతున్నాము.

అహ్మదియ్య ముస్లిం సంఘం విశ్వవ్యాప్తమైన ఇస్లామీ ఉద్యమం. 1889 సం॥లో భారత దేశములోని ఖాదియాన్‌లో స్థాపించబడింది. ఈ సంఘ స్థాపకులు హ|జత్ మిర్జా గులాం అహ్మద్, వివిధ ధర్మాలను అనుసరిస్తున్నవారు దైవప్రేరేపితుడైన సంస్కర్త అవతారము కోసం ప్రతీక్షిస్తూ ఉంటారు. వివిధ నామాలతో హిందువులు కృష్ణుని కోసం, క్రైస్తవులు క్రీస్తు కోసం, బౌద్ధులు బుద్ధుని కోసం నిరీక్షించినట్లే ముస్లిములు మహ్దీ కోసం అంటే మసీహ్ కోసమే నిరీక్షించినారు.

దివ్య మార్గంలో హ|జత్ మిర్జా గులాం అహ్మద్ గారు ఒక విప్లవాత్మకమైన ప్రకటన చేసినారు. దైవ నిర్దేశం ప్రకారం అవతరించనున్న సంస్కర్తలందరికీ ప్రాతినిధ్యం వహిస్తూ ఒకే ఒక్క సంస్కర్త రానున్నాడు. అతడు మానవాళినంతటినీ విశ్వైక పరిధిలోకి తెస్తాడు. దైవ నిర్దేశం ప్రకారం అవతరించే ఆ సంస్కర్త స్వతంత్రుడుగా కాక పవిత్రుడైన ఇస్లాం ప్రవక్త హ|జత్ ముహమ్మద్ ముస్తఫా (అల్లా అతనికి శాంతిని ఆశీస్సులను ప్రసాదించుగాక) కు విధేయుడుగా ఉంటాడు. ఇస్లాం మానవాళి సమగ్రమైన, చివరిదైన జీవిత విధానమని అతని విశ్వాసం, అందుకే దైవం నిర్దేశించిన, లోకం నిరీక్షిస్తున్న సంస్కర్త ఇస్లాంలోనే నిశ్చయంగా అవతరిస్తాడు. హ|జత్ ముహమ్మద్ ప్రవక్త (అల్లా అతనికి శాంతిని, ఆశీస్సులను ప్రసాదించుగాక)కు విధేయుడుగా అవతరిస్తాడు. మానవుడు కలలుగంటున్న, ఆకాంక్షిస్తున్న విశ్వమత స్వర్ణయుగానికి అతని అవతారం

ఆకృతి కల్పిస్తుంది.

1889 సం॥లో తన అవతార లక్ష్యాలనూ, ఆశయాలను సాధించడానికి ఒక సంఘాన్ని ఏర్పరచాలని దేవుడు వారిని నిర్దేశించినాడు. 23 మార్చి 1889 తేదీన తన ప్రవచనాల పట్ల, తనను దేవుడు పంపినాడన్న విశ్వాసం పట్ల నమ్మకం ఉన్నవాళ్ల ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో పంజాబు రాష్ట్రంలోని ఒక చిన్న నగరం లుధ్యానాలో అహదియ్య ముస్లిం సంఘ స్థాపన జరిగింది.

భారతదేశ విభజన తర్వాత సంఘ కేంద్రస్థానం పాకిస్తాన్‌కు తరలింది. అక్కడ అహ్మదియ్య ముస్లింల సంఘం రబ్వా నగరంలో కేంద్ర స్థానాన్ని నిర్మించిది. సంఘాధ్యక్షులు, భారతదేశం నుంచి అధిక సంఖ్యలో వచ్చిన ముస్లింలకు అధికార స్థానమైనది.

అహ్మదియ్య సంఘానికి వ్యతిరేకంగా అడపాదడపా ఎన్నో హింసాత్మక ఉద్యమాలను విరోధులు లేవదీసినారు. 1953, 1974, 1984లో సాగించిన దాడులు వాటిలో చెప్పుకోదగ్గవి. పాకిస్తాన్ ప్రభుత్వ సంపూర్ణ సహకారా సానుభూతులతో అహ్మదియ్య వ్యతిరేక ఆర్డినెన్సు ద్వారా అప్పటి పాకిస్తాన్ నియంత జనరల్ జియా ఉల్ హక్ ప్రాథమిక హక్కులు కూడా లేకుండా అహ్మదియ్య ముస్లింల సభ్యత్వాన్ని పరిమితం చెయ్యడానికి, అహ్మదియ్య ముస్లిముల అభ్యుదయాన్ని కుంటు పరచడానికి చేసిన దాడుల్లో ఇది చివరిది.

అహ్మదియ్య ముస్లింలు అత్యంత త్యాగాలు చేయవలసి వచ్చింది. అల్లాహ్ అనుగ్రహం వల్ల పాకిస్తాన్ ప్రభుత్వం, దానికి అనుకూలంగా యున్న ఉలమాల (ముస్లిం విద్యావంతులు) ప్రయత్నాలు అంతగా ఫలించలేకపోయినవి.

ఈ వైరుధ్యాల వల్ల మిగతా ప్రపంచంలో అహ్మదీయులు అమితోత్సాహంతో ప్రతిస్పందించినారు. ఈ ఉత్సాహం సంఘాన్ని ఎన్నోరెట్లు ముందుకు నడిపించింది.

ఏది ఏమైనా అస్తిత్వం కోసం మానవ స్వాతంత్ర్య ప్రాధమిక హక్కుల కోసం వేలాది అహ్మదీయులు భయంకరమైన చిత్రహింసలకూ, కారాగృహవాసానికీ, శారీరక బాధలకు గురి అయినారు.

శతాబ్ది ఉత్సవ సందర్భంగా జరుగుతున్న విశ్వవ్యాప్తమైన ధన్యవాద కార్యక్రమాల సందర్భంగా 1989 సం॥లో పవిత్ర ఖురాన్ ప్రచురించడం ఒక కృతజ్ఞతా సూచకమైన విషయం. పవిత్రుడైన ఈ ప్రవక్త ప్రవచనాలు, దైవ నిర్దేశంతో వచ్చిన పుస్తకంలోని కొన్ని ఎన్నికైన భాగాలను నూరింటికంటె ఎక్కువ భాషల్లో ప్రచురించడం ఈ కార్యక్రమంలోని భాగం

ఈ చిన్న పుస్తకం మా ఆకాంక్షలకూ భగవదనుగ్రహ ప్రాప్తికి చిహ్నం.

*నజారత్ ఇషాఅత్*
*రబ్వా*

## అల్లాహ్ మహోన్నతుడు

మన స్వర్గం మన దేవునిలోనే ఉంది. మనం ఆయనలో ప్రతి సౌందర్యాన్నీ సందర్శించినాము కనుకనే మనం అనుభవిస్తున్న నిరతిశయానందం మన దేవునిలోనే ఉంది. ఈ ధనాన్ని సంపాదించ వలసిందే. దీన్ని సంపాదిండచడానికి జీవితాన్నే వెచ్చించవలసి వస్తుంది. ఈ మాణిక్యం కొనదగినదే. అయితే తనను తానే కోల్పోవలసి వస్తుంది. ఓ దీనులారా! మీరీ చెలిమ వద్దకు చేరండి. అది మీ దాహాన్ని తీరుస్తుంది. నేనేం చెయ్యాలె ? ఢంకా మ్రోగించి ఇదిగో ఈయనే మీ దేవుడు అని ప్రకటించవలెనా ? ఈ చెవులు వినగలిగే విధంగా ఏ చికిత్స చెయ్యాలె ? మీరు అల్లాహ్ వాళ్లు అయితే అల్లాహ్ మీ వాడేనని నమ్మండి ?

*(కష్తీనూహ్-రూహానీ ఖజాయిన్ సంపుటి:19 పుట:21,22)*

చెవులుంటే శ్రద్ధగా వినండి. మిమ్మల్ని అల్లాహ్ ఏమి కోరుతున్నాడు? ఇదే. మీరు అతన్నే నమ్మండి. ఈ భూమిలో గాని, ఆకాశంలో గాని అతనితో సమానులు ఎవ్వరూ లేరని నమ్మండి. నేడున్న దేవుడు ఎప్పుడూ ఉన్నవాడే. నేడు మాట్లాడుతున్న దేవుడే గతంలో కూడా మాట్లాడుతూ ఉన్నవాడే. అతడు నేడు వింటునట్లే, గతంలో కూడా వింటునట్టివాడే! ఈ కాలంలో అతడు వింటాడే తప్ప మాట్లాడడని నమ్మడం కేవలం అపోహ. నిజానికి అతడు వింటాడు, మాట్లాడుతాడు. అతని లక్షణాలన్నీ శాశ్వతములు, నిరంతరములు. అతని లక్షణాలు ఎన్నడూ ఉడిగిపోలేదు. ఎన్నడూ ఉడిగిపోవు. అతనిది అదే విశిష్టమైన అస్తిత్వం. అతనికి భాగస్వామి ఎవ్వడూ లేడు. అతనికి కొడుకు లేడు. భార్యలేదు. అతనిదే విశిష్టమైన అస్తిత్వం. అతనికి సమానుడు ఎవ్వడూ లేడు. అతనికి ఉన్న లక్షణాలు మరెవ్వరికీ లేవు. అతని శక్తులు ఎప్పుడూ తరగవు. అతడు సమీపంగానే ఉంటాడు. అయినా దూరంగా, అతీతంగా ఉంటూనే దగ్గరగా ఉంటాడు...........అతడు ఉన్నతుల కంటే ఉన్నతుడు. అయినా

అతని కంటే క్రింది స్థితిలో, సుదూర స్థితిలో ఎవడూ లేడని చెప్పడానికి వీలులేదు. అతడు ఆకాశంలో ఉన్నాడు కాని భూమిలో లేడని చెప్పడానికి వీలులేదు. సంపూర్ణ లక్షణాలన్ని అతనిలో ఉన్నవి. ప్రశంసాపాత్రములైన సుగుణాలన్నీ అతనిలో మూర్తీభవించి ఉన్నవి. అన్ని శ్రేష్టత్వములకు అతడు స్రోతస్సు అతడు సర్వశక్తిమంతుడు. మంచిదైన ప్రతి అంశం అతని నుంచి పుట్టుకొస్తుంది. అన్నీ ఆయనలో లీనమై పోతాయి. అన్నీ అతనివే. అతనిలో అన్ని మహత్యాలూ ఇమిడి ఉన్నవి. అతడు నిష్కలంకుడు. ఏ దౌర్బల్యమూ లేనివాడు. భూమ్యాకాశాల్లో నివసిస్తున్న వారందరి పూజలందుకునే సంపూర్ణాధికారం అతనికే ఉన్నది.

*(అల్ వసియ్యత్-రూహానీ ఖజాయిన్ సంపుటి:20 పుట:309-310)*

## దైవ సాక్షాత్కారం

సంశయ రహితుడు కానివాడు శిక్ష నుండి తప్పించుకోలేడు. దేవున్ని చూడలేని దురదృష్టవంతుడు. ఈ ప్రపంచములో చీకటి గుంటలో పడిపోతాడు. ఈ ప్రపంచములో అంధుడైన వాడు ఇక ముందు కూడ అంధుడుగానే ఉంటాడు.

*(కితాబుల్ బరియ్యహ్-రూహానీ ఖజాయిన్ సంపుటి:13, పుట:65)*

## తన పట్ల విశ్వాసమున్న దాసులతో అల్లాహ్ వ్యవహారం

దేవుడు సర్వ శక్తిమంతుడు. సర్వ బల సంపన్నుడు. ప్రేమతో, విశ్వాసంతో అతన్ని ఆశ్రయించిన భక్తులు నిరర్ధకులు కారు. శత్రువు తన దౌష్ట్యముతో ఆ భక్తులను నాశనము చేస్తానని ప్రగల్భాలు పలుకుతూ ఉంటాడు. దేవుడు ఇలా అంటున్నాడు. మూర్ఖుడా ! నాతో యుద్ధము చేయడానికి సాహసిస్తావా ? నాకు ప్రీతిపాత్రులైన వాళ్ళను అవమాన పరుస్తావా ? నిజానికి స్వర్గములో నిశ్చయము కానిదేది ఈ భూమిలో జరగదు. స్వర్గములో జరిగిన నిర్ణయాన్ని ఏ భౌతిక శక్తి కూడా మార్చలేదు. దుష్ట వ్యూహాలు పన్నేవాళ్లు ఆ పరమేశ్వరుని ఆజ్ఞ లేకుండా ఆకు కూడ

రాలజాలదని తెలుసుకోలేక పోతున్నారు. వాళ్లకు లభించేది వైఫల్యమే. వాళ్ల కోరికలు ఎన్నడూ నెరవేరవు. సన్మార్గంలో ప్రవర్తిస్తున్న వాళ్లకు ఆ దుర్మార్గుల వల్ల ఏ కీడు జరగదు. పైగా దేవుని లక్షణాలు మరింత విస్తృతంగా ప్రచారం పొందుతాయి. దేవున్ని తెలుసుకనే ప్రయత్నాలు మరింత ఎక్కువ అవుతాయి. సర్వ శక్తిమంతుడైన ఆ దేవుడు అదృశ్యుడుగానే వుంటాడు. తన అద్భుత లక్షణాల ద్వారా తన స్వరూపాన్ని ప్రకటిస్తాడు.

*(కితాబుల్ బరియ్యహ్ ముఖద్దమహ్–రూహాని ఖజాయిన్ సంపుటి: 13 పుట: 19, 20)*

భూమ్యాకాశాలకు దేవుడు జ్యోతి. కనపడే ప్రతి జ్యోతి చిన్నదైనా, పెద్దదైనా ఆత్మలకు సంబంధించింది అయినా, శరీరాలకు సంబంధించింది అయినా స్వతస్సిద్ధమైనదైనా, కల్పితమైనదైనా, గుప్తమైనదైనా, బహిర్గతమైనదైనా, ఆత్మా శ్రయమైనదైనా, పరాశ్రయమైనదైనా అది కేవలం అతని అనుగ్రహ విశేషం. అల్లాహ్ అనుగ్రహం అన్నింటిని మించినదని ఈ లక్షణం సూచిస్తున్నది. అన్ని ప్రసాదాలకు అతడు కారణం. ప్రతి జ్యోతికి అతడు మూల కారణం. అన్ని కృపా విశేషాలకు అతడు స్రోతస్సు. అతని అస్తిత్వమే సకల విశ్వానికి ఆధారం. ఉన్నతులకూ, నిమ్నులకూ అతడే శరణ్యం. శూన్యాంధకారం నుంచి అతడు ప్రతి వస్తువునూ వెలికితెచ్చి దాని ఉనికిని కనపరచే వెలుగును ప్రసాదించినాడు. అతని అస్తిత్వం కంటే భిన్నమైనదేది ఉండదు. శాశ్వతమైనది కాదు. చరాచర పదార్థాలన్నీ అతని అనుగ్రహాన్ని పొందుతున్నవి. భూమి, ఆకాశం, మనిషి, పశువు, రాళ్లు, చెట్లు, ఆత్మలు, శరీరాలు అతని అనుగ్రహం వల్లనే ఉండగలుగుతున్నవి.

*(బరాహీనె అహ్మదియ్య అధోదీపిక–రూహాని ఖజాయిన్ సంపుటి: 1 పుట: 191, 192)*

1. ఆ అనంతునికే శ్లాఘనములన్నీ. అతనికి సముదు లేదు, అతని

వంటివాడు ఎవడూ లేడు.

2. అతడు ఎప్పుడూ వుంటాడు. ఇతరులు వస్తారు, పోతారు. అతణ్ణి కాక మరెవ్వరినైనా ప్రేమిస్తే అది మిథ్య.

3. అతడే నా హృదయాకాంక్ష, ఇతరం నేనెరుగను. నా దృష్టిని నిలిపినవాడే పవిత్రుడని నా హృదయం ఘోషిస్తుంది.

4. అతడు అందరిని అనుగ్రహిస్తాడు. మూర్తీభవించిన అనుగ్రహం అతడు. మనకు అతడే సౌఖ్యాన్ని అందిస్తాడు. అతడే మనకు ప్రేమ మూర్తి.

5. అతడు లేనిదే మనము బ్రతుకలేము. అతడు తప్ప అంతా అసత్యం. ఈ దినము శుభాస్పదమగును గాక ! నా దృష్టిని నిలిపినవాడే పవిత్రుడు.

*(మహ్మూద్ కి ఆమీన్-రూహానీ ఖజాయిన్*
*సంపుటి: 12 పుట: 319)*

నేను సత్యం పలుకుతాను. సత్యం తప్ప మరేది పలుకను. నిష్కల్మష హృదయంతో మానవులు సత్యాన్వేషణకు పూనుకుంటే, హృదయాలు జ్ఞానతృష్ణా భరితములైతే మానవజాతి ఆ మార్గాన్ని కనుగొనడానికి ప్రయత్నం చేస్తుంది. కాని ఆ మార్గానికి ఎలా సన్నిహితులు కావడం ? ఆవరణం ఎలా విస్తృతం కావడం ? ఇస్లాం మాత్రమే ఆ మార్గాన్ని సుగమం చేస్తుందని నేను విశ్వాసపూర్వకంగా చెప్పుతున్నాను. ఇతర మతాలు దేవుడు సందేశాన్ని వెలువరిస్తాడనే సంప్రదాయానికి స్వస్తి చెప్పి చాలా కాలం అయింది. సందేశాన్ని వెలువరించే పద్ధతిని దేవుడు మాని వేయలేదని నమ్మకంగా చెబుతున్నాను. కాని మానవుడు తన అజ్ఞానాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఈ మిథ్యా కారణాన్ని ఆసరాగా తీసుకుంటున్నాడు. కండ్లు లేకుండా ఎలా చూడలేమో, చెవులు లేకుండా ఎలా వినలేమో, నాలుక లేకుండా ఎలా పలుకలేమో, పవిత్రమైన ఖుర్ఆన్ సహాయం లేనిదే మనకు ప్రీతిపాత్రుడైన భగవంతునిపై దృష్టిని నిలుపలేము.

నేను ఒకప్పుడు యువకుడను. ఇప్పుడు వృద్ధుడను. పవిత్రమైన జ్ఞానానికి స్రోతస్సు అయిన ఖుర్‌ఆన్‌ను అవగాహన చేసుకోకుండా సరియైన మార్గాన్ని తెలుసుకోలేమని గ్రహించగలిగినాను."

*(ఇస్లామి ఉసూల్ కి ఫిలాసఫీ-రూహాని ఖజాయిన్ సంపుటి:10 పుట:442,443)*

1. కాంతికి స్రోతస్సు ఆ దేవుని కాంతి. విశ్వమంతా అతన్ని దర్శించడానికి కావలసిన కన్నుల కోసం ప్రతిబింబిస్తున్న దర్పణంగా రూపొందుతున్నది.

2. నిన్న రాత్రి నేను చంద్రున్ని చూస్తున్నప్పుడు, ఆ చంద్రుని అందంలో నా ప్రియతముని జాడలు కనిపించినందుకు నేను విహ్వాలుణ్ణి అయినాను.

3. ఆ సమగ్ర సౌదంర్య ప్రభావానికి నా హృదయమే సంచలించింది. తుర్కుల లేక తర్తారుల అందాల సంగతి ఇక నాకు చెప్పవద్దు.

4. ఓ నా ప్రియతముడా! నీ సృజన శక్తి ఎల్లెడల ఎంత పరమాశ్చర్యకరంగా మూర్తీభవించి ఉంది ? నేను ఏది చూసినా నీ సన్నిధానికి చేర్చే మార్గంగానే కనిపిస్తుంది.

5. సూర్యునిలోని కాంతుల ఊటల్లో నీ శక్తి తరంగాలు కనిపిస్తున్నవి. ప్రతి నక్షత్రం నీ కాంతితో మిల మిలా మెరుస్తున్నది.

6. నీవు నీ చేతులతో గాయపడిన గుండెలపై ఉప్పును చల్లినావు. బాధాతప్తులైన ప్రేమికుల ఆర్థనాదాలను మరింత ఉధృతం చేసినావు.

7. ఒక్కొక్క కణానికి ఎన్నెన్ని అద్భుత లక్షణాలను ప్రసాదించితివయ్యా! ఈ అద్భుత రహస్యాలలో ఇమిడియున్న వివరాలను ఎవరు చదవగలరయ్యా!

8. నీ సృష్టి ఆకృతిని సమగ్రంగా ఎవ్వడు సందర్శించలేడు. రహస్యమయమైన ఈ ప్రహేళికను ఎవడు విప్పగలడు?

9. నీ ఆకర్షణయే ప్రతి సౌందర్యానికి సారం. వికసించే ప్రతి కుసుమం

తన రంగును నీ అనుగ్రహం వల్లనే పొందుతుంది.

10. మత్తెక్కించే అందాల కన్నులు ప్రతిక్షణం నిన్నే జ్ఞప్తికి తెస్తాయి. ఉంగురాలు తిరగిన ప్రతి కబరీభరం నీ వైపు తన చూపుడు వ్రేలును ఎత్తుతున్నది.

*(సుర్మయె చశం ఆరియా-రూహాని ఖజాయిన్ సంపుటి:2 పుట:52)*

సమైక్య దైవతత్వం ఒక జ్యోతి. అంతర్ ప్రపంచానికి లేక బహిః ప్రపంచానికి సంబంధించిన సర్వ దేవతలను నిరాకరించినప్పుడే ఆ కాంతి హృదయాన్ని వెలిగిస్తుంది. మనిషి ఉనికికి సంబంధించిన అన్ని కణాలలోకి అది ప్రవేశించి వ్యాపిస్తుంది. దేవుని సహాయం లేనిదే అతని సందేశహరుని సహాయం లేనిదే ఇది ఎలా సాధ్యం. తన అహంకారాన్ని చంపుకోవడమే తన పైశాచిక ప్రవృత్తిని త్రిప్పి కొట్టడమే మానవుని కర్తవ్యం. జ్ఞాన డోలికల్లో తాను ఊగిపోతున్నాడన్న గర్వాన్ని వదులుకొని తాను ఏమి తెలియని వానిగా భావించుకోవడం, ప్రార్థనలో నిమగ్నుడు కావడమే అతడు చేయవలసిన పని. అప్పుడా సమైక్య దైవతత్వం అతనికి లభిస్తుంది. దేవుడు అతనికి ఒక నవ్య జీవితాన్ని ప్రసాదిస్తాడు.

*(హఖీఖతుల్ వహీ-రూహాని ఖజాయిన్ సంపుటి:22 పుట:148)*

దేవుడు (ఖురాన్ ప్రతిపాదించిన) అతి విశ్వాస పూర్ణుడైనవాడు. తనపట్ల విశ్వాసమున్న వారితో మహాద్భుతంగా వ్యవహరిస్తాడు. తన విశ్వాసపాత్రులను ప్రపంచం నాశనం చెయ్యడానికి పూనుకుంటే, వారిని అతడు ప్రతి ప్రమాదం నుంచి కాపాడి, ప్రతి రంగంలో వారికి విజయాన్ని సమకూరుస్తాడు. అతనితో సంబంధాలను ఎన్నటికీ విడనాడని వాడు ఎంత అదృష్టవంతుడో.

*(కష్తి నూహ్-రూహాని ఖజాయిన్ సంపుటి:19 పుట:20)*

## పవిత్రుడైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం

(అల్లాహ్ అతనికి శాంతిని ఆశీస్సులను ప్రసాదించుగాక)

మహోజ్వలమైన కాంతి మానవునికి ప్రసాదించబడినా

మానవులందరిలో సర్వశ్రేష్టుడైన ముహమ్మద్‌కే ఆ కాంతి విశేషంగా అనుగ్రహింపబడింది. ఆ కాంతిని దేవదూతలు పంచుకోలేరు. నక్షత్రాలు పంచుకోలేవు. చంద్రునిలోను ఆ కాంతి లేదు. సూర్యుని లోనూ లేదు, సముద్రాల లోనూ లేదు, నదులలోను లేదు, పద్మరాగాల్లో లేదు. నవకతాల్లో లేదు. ఇంద్రనీలాల్లో లేదు. మౌక్తికాల్లో లేదు. ఆకాశంలో, వేదభూమిలో వున్న పదార్థంలోనూ లేదు. అది సమగ్ర మానవునిలోనే వుంది. సమగ్రమైన రూపంలో వున్న ఆ మహా వ్యక్తిలో వుంది. ఆయన మన గురువు, మన యజమాని ముహమ్మద్. దేవునికి ప్రీతి పాత్రుడు. ప్రవక్తలందరిలో ప్రముఖుడు. అల్లాహ్ దృష్టిలో వున్నవాళ్ళందరికి నాయకుడు. అందుకే ఆ మహా కాంతి అతనికి ప్రసాదించబడినది. అదే విధంగా కొంత వరకు అతనితో పోలిన వారికి ఆ దట్టమైన కాంతి లభించినది. .... మన గురువు, యజమాని, నిరక్షరుడైన ప్రవక్త. సత్య స్వరూపుడు, సర్వ పరీక్షలలో నెగ్గిన ముహమ్మద్. (అతనికి శాంతి లభించుగాక).

*(ఆయిన కమాలాతె ఇస్లాం-రూహాని ఖజాయిన్ సంపుటి:5 పుట:160-162)*

ముహమ్మద్ అనే పేరుతో ఉన్న ఈ అరబ్బు ప్రవక్తను నేనెప్పూడూ ఆశ్చర్యంతో దర్శిస్తూ వుంటాను. వేల వేల ఆశీస్సులు, శాంతి అతనికి లభించుగాక. ఎంత మహోన్నత పదవి అతనిది ? అతని ఉనికి పొలిమేరలను ఎవ్వడూ కనుగొనలేడు. గంభీరమైన, ప్రగాఢమైన అతని మహిత లక్షణాలను సమగ్రంగా, సందర్శించగలిగే యోగ్యత ఎవ్వరికీ లేదు. అయ్యో! అతని మహోత్తాల పదవికి రాదగినంత గుర్తింపు రాలేదు. ప్రపంచం నుంచి అంతర్ధానమైపోయిన ఏకత ఈ మహావీరుని ప్రయత్నం వల్లనే తిరిగి సాధింపబడినది. అతను దేవున్ని ప్రగాఢంగా ప్రేమించి యున్నాడు. అదే విధంగా మానవాళి పట్ల తీవ్రమైన సమవేదన అతని హృదయాన్ని ద్రవీభూతం చేసింది. అందుకే దేవుడు అతని హృదయంలో

దాగిన మహోన్నత గుణాలను తెలుసుకొని గతంలోని, భవిష్యత్తులోని ప్రవక్తల కంటే, సర్వజనుల కంటే మహోన్నతుని గావించినాడు. అతని జీవిత కాలంలోనే అతని ఆకాంక్షలను నెరవేర్చినాడు.

*(హఖీఖతుల్ వహీ-రూహాని ఖజాయిన్ సంపుటి:22 పుట:118,119)*

పవిత్రుడైన మన ప్రవక్త (అల్లాహ్ అతనికి శాంతి, ఆశీస్సులను ప్రసాదించుగాక) ఇతర ప్రవక్తల పేర్లన్నింటిని తనలో ఇమిడ్చుకున్నాడు. అందుకే ఇతర ప్రవక్తలందరిలో ఉన్న శుభ లక్షణాలన్నీ అతనిలో మనం దర్శించగలుగుతాం. అందుకే అతడు ఎంత మోసెస్సో అంత జీసెస్సు. అతడు ఆదాం. అతడు ఇబ్రాహీం. అతడు జోసెఫ్. అతడే జాకబ్. దేవుడు ఈ సూక్తిలో ఈ అంశాన్నే సూచిస్తున్నాడు. فَبِهُدَاهُمُ اقْتَدِهْ (అల్ అన్ఆమ్:97) అనగా వారి మార్గదర్శనాన్నే పాటించండి. భావార్థం: ఓ భగవత్ ప్రవక్తా! ప్రవక్తలందరి ఉపదేశాలను నీలో ఇమిడ్చుకో. సర్వ ప్రవక్తల మహత్యాలు ఈ పవిత్రుడైన ప్రవక్తలో సమ్మిళితమై పోయినవని సూచన. పవిత్రుడైన ఆ పవక్తకు అల్లాహ్ ఆశీస్సులు లభించుగాక. ముహమ్మద్ పేరు దీనినే సూచిస్తున్నది. ఎందుకంటే అతడు గొప్పగా కీర్తింపబడినవాడు. సర్వ ప్రవక్తల ఉత్తమ గుణాలు, ప్రత్యేక లక్షణాలు ఎవ్వనిలో ఇమిడివున్నవో అతనికే మహోన్నత ప్రశంసలు.

*(ఆయిన కమాలతే ఇస్లాం-రూహాని ఖజాయిన్ సంపుటి:5 పుట:343)*

ప్రవక్తలందరిలో సంపూర్ణమైన, పవిత్రమైన, విజ్ఞానపూర్ణమైన ఉపదేశాలను అందించిన వాడు, మహోన్నత మానవ లక్షణాలు తనలో ప్రదర్శించినవాడు పవిత్ర ముహమ్మద్ ప్రవక్త ఒక్కడే. అతడే మన గురువు. అతడే మన యజమాని అని నాకు తెలియపరచబడినది.

*(అర్బయీన్ ఒకటి-రూహాని ఖజాయిన్ సంపుటి:17 పుట:345)*

మనం సముచితంగా, న్యాయబద్ధంగా పరిశీలిస్తే గతంలోని ప్రవక్తలందరిలో ఇస్లాం పవిత్ర ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అతిశ్రేష్టుడుగా నిలుస్తారు. దేవునికి ప్రీతిపాత్రమైన జీవిత

లక్షణాలను కలిగి ఉన్నవారిగా కనిపిస్తారు.

*(సిరాజె మునీర్-రూహాని ఖజాయిన్ సంపుటి: 12 పుట: 82)*

అరేబియా ఎడారుల్లో ఒక విచిత్ర సంఘటన జరిగింది. వందల, వేల సంఖ్యలో మృతులు తిరిగి కొన్ని రోజులలోనే పునర్జీవితులైనారు. తరతరాల నుంచి అవినీతి పరులైన వారికి దివ్యమైన రూపం లభించింది. అంధులు తిరిగి చూడగలిగినారు. మూగవారి నాలుకల నుంచి దైవజ్ఞానం వెలువడింది. ప్రపంచంలో ఇలాంటి విప్లవాన్ని ఇంత వరకు ఏ కన్నూ చూడలేదు. ఏ చెవీ వినలేదు. ఈ విచిత్రం మీకు తెలుసునా? ఇదంతా కటిక చీకటిలో ఒకడు చేసిన ప్రార్థనల వల్ల జరిగింది. అతడు సంపూర్ణముగా దేవుని ధ్యానంలో నిమగ్నుడై ప్రపంచంలో ఒక మహా విప్లవాన్ని తెచ్చి, ఒక నిరక్షరుడు, నిస్సహాయుడు అయిన వ్యక్తికి ఈ అద్భుత చర్య అసాధ్యమైనను అతడు దీన్ని సాధించినాడు.

اَللّٰهُمَّ صَلِّ وَسَلِّمْ وَبَارِكْ عَلَيْهِ وَاٰلِهٖ بِعَدَدِ هَمِّهٖ وَغَمِّهٖ وَحُزْنِهٖ لِهٰذِهِ الْاُمَّةِ وَاَنْزِلْ
عَلَيْهِ اَنْوَارَ رَحْمَتِكَ اِلَى الْاَبَدِ

అనగా ఓ అల్లాహ్! అతనికి శాంతిని, ఆశీస్సులు ప్రసాదించు. అతని అనుయాయులను అనుగ్రహించు. తన ముస్లిం ప్రజల కోసం కష్టాలను భరించిన ఆ ప్రవక్తపై నీ దయా జ్యోతిస్సులను సదా వర్షింపుము.

*(బరకాతుద్దుఆ - రూహాని ఖజాయిన్
సంపుటి: 6 పుట: 10,11)*

ఆదం సంతానానికి ఇప్పుడు పవిత్రుడైన ముహమ్మద్ ప్రవక్త తప్ప ఏ సందేశహరుడు లేడు. అతడు దేవునికి ప్రీతిపాత్రుడు. (అల్లాహ్ అతనికి శాంతిని ఆశీస్సులను ప్రసాదించుగాక!) అందుకే మీరు మహిమాన్వితుడైన ఆ మహా ప్రవక్త పట్ల ప్రేమను పెంచుకోండి. ఆయన కంటే ఉత్తముడు మరొకడు వున్నాడని ఏ విధంగానూ భావించకండి. అప్పుడే మీరు స్వర్గంలో మోక్షానికి అర్హులవుతారు. మోక్షమనేది మరణం తర్వాతనే లభించేది అని ఎన్నడు భావించకండి. నిజమైన మోక్షం ఈ

ప్రపంచంలోనే తన కాంతిని ప్రసరిస్తుంది. ఈ కాంతి ఎవరికి లభించేది? ఎవరు దేవుణ్ణే సత్యమనుకుంటారో పవిత్రమైన ప్రవక్త (అల్లాహ్ అతనికి శాంతిని ఆశీస్సులను ప్రసాదించుగాక!) నే దేవునికి మానవజాతికి మధ్య సంధానకర్తగా భావిస్తారో! మరి ప్రపంచంలోని ఏ ప్రవక్త కూడా అతనికి సాటి రాదని, ఖుర్ఆన్ స్థాయిని మరే గ్రంథం అందుకోలేదని నమ్ముతారో, మరి దేవుడు ఎవరిని తన సందేశాన్ని సిద్ధాంతాన్ని ఉత్తమ ప్రవక్త శాశ్వతంగా వుండకపోతే సాధ్యం కాదని నమ్ముతారో వారే నిజంగా స్వర్గమును పొందెదరు.

*(కష్తి నూహ్-రూహాని ఖజాయిన్ సంపుటి:19 పుట:13,14)*

పవిత్రుడైన ప్రవక్త జీవితాన్ని అధ్యయనం చేసిన ప్రతి పాఠకునికి ఇస్లాం పవిత్ర ప్రవక్త అద్వితీయుడనీ, ఉత్తమ చరిత్ర కలవాడనీ, పరిశుద్ధుడనీ సమ్మున్న తాత్ముడనీ తెలుస్తుంది. దేవుని కోసం తన జీవితాన్ని సమర్పించడానికి అతడెప్పుడూ సిద్ధంగా వుండేవాడు. అతడు మనుష్యుల పైన ఏ ఆశలూ పెట్టుకోలేదు. వారికి అతడెన్నడూ భయపడలేదు. తన నమ్మకం అంతా అల్లాహ్ మీదనే పెట్టుకున్నాడు. అల్లాహ్ అనుగ్రహానికి తాను పూర్తిగా కట్టుబడి, దేవుని సమైక్యతత్వాన్ని సందేశంగా బోధించి నందుకు అతడు విగ్రహారాధకులు పెట్టిన బాధలను లక్ష్య పెట్టలేదు.

*(బరాహీనె అహ్మదియ్య-రూహాని ఖజాయిన్ సంపుటి:1 పుట:111)*

ప్రపంచంలో గొప్ప గొప్ప దేశాలన్ని ఆర్థికంగా, సైనికంగా, వైజ్ఞానికంగా అత్యున్నతమైన వైభవాలను అనుభవిస్తుంటే చిల్లి గవ్వ లేని అనాధుడూ, అశక్తుడూ, నిస్సహాయుడూ, నిరక్షరాస్యుడూ, దిక్కు లేనివాడూ, ప్రశ్నించడానికి వీలు లేనిది, సునిశ్చితమైనదీ, సముజ్వలమైనదీ అయిన ఉపదేశంతో ప్రతి ప్రత్యర్థినీ నోరెత్తకుండా చేసిన సదర్భం అత్యంత ఆశ్చర్యకరమైన సంఘటన కాదా! తాము గొప్ప తత్వవేత్తలమనీ, విజ్ఞానవంతులమనీ గర్వంతో ప్రగల్భాలు పలికిన పండితులందరినీ చిత్తు

చేసిందీ సంఘటనే. తాను పేదవాడైనా, నిస్సహాయుడైనా అతడు గొప్ప అధికారాన్ని పొంది ఎందరో మహా బలవంతులైన రాజులను గద్దె నుంచి దింపి వారికి బదులుగా పేదవారికి పట్టం కట్టినాడు. ఇది అల్లాహ్ నుంచి కాక ఎవరి వల్ల అవుతుంది ? విజ్ఞాన ప్రపంచాన్నంతా అధిగమించి జయించడం అల్లాహ్ సహాయం లేకుండా సాధ్యపడేదా?

*(బరాహీనె అహ్మదియ్యా-రూహాని ఖజాయిన్ సంపుటి:1 పుట:119)*

పవిత్రుడైన ఇస్లాం ప్రవక్త తాను ప్రవక్తనన్న సత్యానికి కట్టుబడి నిశ్చయంగా, దృఢంగా మొదటి నుంచి చివరి దాకా వేల వేల ప్రమాదాలనూ, భీతాహాన్ని కలిగిస్తున్న అనేక ప్రత్యర్థులను ఎలా ఎదుర్కొన్నాడో గమనించండి. అనేక సంవత్సరాలుగా అను దినం ఎదురౌతున్న కష్టాలను భరిస్తూ, శత్రువుల ప్రయత్నాలను వమ్ము చేసినాడు. ఇన్ని దుర్భరమైన కష్టాలు సుదీర్ఘ కాలం ఎదుర్కొన్న మనిషి ఊహకే అందదు. ఇంతే కాదు. తాను ప్రవక్తనని ప్రకటించుకొన్నప్పుడు అంతకు ముందు ఆయనకు దొరికిన సహాయ సహకారాలు అందకుండా పోయినవి. తాను ప్రవక్తనని ప్రకటించుకొని అతడు శతాధికమైన పోటీలను, అనేక కష్టాలను ఎదుర్కొని మోయవలసి వచ్చింది. తన జన్మభూమిని వదులుకోవలసి వచ్చింది. అతణ్ణి చంపాలనే ఉద్దేశంతో ఆయన ఇంటినీ, ఇంటి సామాగ్రినీ నాశనం చేసినారు. విష ప్రయోగంతో అతని జీవితాన్ని అంతం చెయ్యడానికి ప్రయత్నాలు అనేకం చేసినారు. ఆయన హితైషులకు కూడా కష్టాలే ఎదురైనవి. మిత్రులు శత్రువులుగా మారినారు. శాశ్వతంగా వుండిపోతుందో ఏమో అన్న ఆ కాలాన్ని అతడు ఎన్నో కష్టాలను భరించి ఎదుర్కొన్నాడు. ఒక కపటి గాని మారు వేషగాడు కాని అలాంటి కష్టాలను ఎదుర్కోలేడు.

*(బరాహీనె అహ్మదియ్యా-రూహాని ఖజాయిన్*
*సంపుటి:1 పుట:108,109)*

1. ఓ దేవా! ముస్తఫాకు నీ అనంతమైన ఆశీస్సులు అందుగాక.

అతని వల్లనే మేము నీ కాంతిని పొందగలము.

2. నా ఆత్మ శాశ్వతంగా ముహమ్మద్ సల్లం ఆత్మతో కట్టుబడి పోయింది. అతని ప్రేమ పరిపూర్ణమైన పాత్రను నా హృదయం స్వీకరించే స్థితిలో వుంది.

3. అతని కంటే ఉత్తముణ్ణి నేనీలోకంలో తెలుసుకోలేక పోయినాను. నిశ్చయంగా నేను నా గుండెలను ఎవరికీ దొరక్కుండా విభజించుకున్నాను.

4. ఓ నా ప్రియతముడా! దేవుని వైభవం నీ శుభలక్షణాలతో ప్రతిబింబించింది. మిమ్మల్ని నా వారిగా చేసుకుని అతణ్ణి నా వానిగా చేసుకున్నాను.

5. నీ చేలాంచలాన్ని పట్టుకున్నవాడు. ఓ దేవా! ఇతరుల మాయల్లో చిక్కుకోకుండా వుంటున్నాడు. అందుకే నేను నా శిరస్సుతో నీ గడపనే స్పృశిస్తాను.

6. ఓ నా ప్రియతముడా! నేను నీలో కలిసి పోతానని ప్రమాణం చేస్తున్నాను. నిన్ను నేను ప్రేమించి నన్ను నేనే మరచిపోయినాను.

7. దేవుని దయ వల్ల నా మనస్సులోని ఇతర భావాలన్నీ సమసిపోయినవి. నీ దయావర్షం కురిసినప్పటి నుంచి నన్ను నేనే మరచిపోయినాను.

8. నీ వల్లనే అన్ని ప్రజాసమూహాల కంటే మేము ఉత్తములమైనాము. ప్రవక్తలందరి కంటే శ్రేష్టుడవైన ఓ దైవ ప్రవక్తా. అందరి కంటే ముందు నీవు అడుగు వేసినప్పుడు మేము కూడ ముందంజ వేసినాము.

9. మానవులే కాదు స్వర్గంలో దేవతలు కూడా నేను నిన్ను కీర్తిస్తు, గానం చేస్తూ వుంటే నన్ను అనుసరించినారు.

*(ఆయిన కమాలాతె ఇస్లాం-రూహానీ ఖజాయిన్ సంపుటి:5 పుట:225,226)*

నా యజమాని, నా గురువు ప్రవక్తలందరికీ గర్వ కారణమైనవాడు. మానవులలో శ్రేష్టుడైన ముహమ్మద్ అడుగు జాడలలో నడిచినందుకే

నాకీ అనుగ్రహం లభించింది. నేను సాధించినదంతా అతడిని అనుసరించడం వల్లనే. ఏ మనిషి కూడా దేవుణ్ణి అందుకోలేడని ప్రవక్తను అనుసరించకుండా దేవుని మహిమలను తెలుసుకోలేడని నేను విశ్వసనీయమైన అనుభవంతో తెలుసుకున్నాను. నేనందరికీ విషయం తెలుపదలచుకున్నాను. పవిత్రుడైన ముహమ్మద్ ప్రవక్త ఆదేశాలకు, ఉపదేశాలకూ మీరు పూర్తిగా అంకితమైతే మీకొక నవీన హృదయం లభిస్తుంది. అది మిమ్మల్ని సరియైన మార్గంలో నడుపుతుంది. ఐహిక ప్రపంచానికి అతీతంగా ఉంటేనే మీకు ఎన్నడూ తరుగని స్వర్గ సౌఖ్యం లభిస్తుంది. మీ ఈ కోరిక తీరినప్పుడు మీరు సమగ్రమైన, పవిత్రమైన ప్రేమను, దేవుని పట్ల ప్రేమను పొందడానికి అర్హులౌతారు. మీ పరిపూర్ణశరణాగత భావం వల్ల మీకు ఆశీస్సులు లభిస్తాయి. అతని ఆధ్యాత్మిక వారసత్వానికి మీరు వారసులవుతారు.

*(హఖీఖతుల్ వహీ-రూహానీ ఖజాయిన్ సంపుటి:22 పుట:64,65)*

1. సర్వకాంతులు విరజిమ్మే మా నాయకుని పేరు ముహమ్మద్. నా హృదయాన్ని ఆకట్టుకున్నవాడు అతడే.

2. ప్రవక్తలందరూ పవిత్రులు, ఒకరి కంటే ఒకరు ఉత్తములు. అన్ని జీవులకు అతడు తలమానికము. దేవుని దయ వల్ల అవతరించిన వాడు.

3. ఇంతకు పూర్వం ఉన్నవారి కంటే అతడు అధికుడు, కాంతిమంతమైన చంద్రబింబంలా అతడు ప్రకాశిస్తాడు. ప్రతి చూపు అతని వైపే. నిజంగా అతడు చీకటిని వెలిగించే నిండు చంద్రుడు.

4. ఆయనకు పూర్వం వున్నవారందరూ సగం దారిలోనే ఆగిపోయిరి. స్వర్గమే లక్ష్యంగా సురక్షితంగా సాగిపోయినవాడు అతడే. అతని ఆశయ సిద్ధి కోసం నా జీవితాన్నే ఆర్పిస్తాను. అతడు పరిపూర్ణుడైన గురువు.

5. ఆ ప్రియతముడు ఏ ప్రదేశానికి పరిమితుడు కాడు. నా హృదయంలోని ప్రతి కోణం అతనిదే. ముహమ్మద్ మనకు చూపిన మార్గం విశిష్టమైనది.

6. ఈ నాడు అతడు ఆధ్యాత్మిక సామ్రాజ్యానికి అధినేత, దైవ సందేశ హరులందరికీ అతడు మకుటప్రాయుడు. అతడు పవిత్రుడనీ, విశ్వాసపాత్రుడనీ, అంటే అతనికి తగిన నివాళి.

7. అతని దృష్టి సుదూరం, అతని హృదయం ఎప్పుడూ దేవుని సమీపం. అతడు కాగడా ఎత్తి పట్టుకున్నాడు, నిజంగానే అతడు కాంతి స్రోతస్సు.

8. మతానికి సంబంధించిన అంతరార్థ పరిజ్ఞానం అతడే మనకు తెలిపినాడు. ఒక ఆదర్శ ప్రభువు అతడు, అతడు మహోదారుడు, అనేక భండారాలను దానం చేసినవాడు.

9. నేనా కాంతి కోసమే అంకితమైపోయాను. ఆ కాంతి కోసమే బ్రతుకుచున్నాను. నేను కేవలం అతని వాణ్ణే. అతని వల్లనే అంతా జరుగుతుంది. నా వల్ల ఏమి జరుగదు. ఇది తుది నిశ్చయం.

*(ఖాదియాన్ కె ఆరియ ఔర్ హమ్-రూహాని ఖజాయిన్*
*సంపుటి:20 పుట:456)*

దావూద్ (అతనికి శాంతి లభించుగాక, పవిత్రుడైన ప్రవక్త వల్ల అతనికి వైభవం లభించుగాక, అల్లాహ్ అతనికి శాంతిని ఆశీస్సులను ప్రసాదించుగాక) జబూర్‌లోని 45వ (అధ్యాయం) లో అతడు

(2) "మనష్యులు కన్న కొడుకుల కంటే నీవు నిజంగా చాలా అందమైనవాడవు. నీ పెదవుల మీద అందం జాలువారింది. అందుకే దేవుడు నీకు అనంతకాలాన్ని ప్రసాదించినాడు. (3) నీ నడుముకు కత్తికట్టుకో ఓ బలవంతుడా నీ అభిమానంతో వైభవంతో నీవు వైభవోపేతుడై విజయాన్ని పొందుతావు. (4) సత్యం కోసం వినయంతో ఋజు ప్రవర్తనంతో ముందుకు సాగు. భీతిని కలిగిస్తున్న సందర్భాలు ఎదురైనప్పుడు నీకు కుడి చెయ్యి తగిన మార్గం చూపుతుందని తెలిపెను.

*(సుర్మ చశం ఆరియా-రూహాని ఖజాయిన్*
*సంపుటి:2 పుట:281,282)*

## పవిత్ర ఖుర్ఆన్

పవిత్ర ఖుర్ఆన్ ఒక మహా నిక్షేపం. కాని కొందరికే ఇది తెలుసు.

(మల్ఫూజాత్ సంపుటి: 2 పుట: 344)

ఇతరమైనదేది పవిత్ర ఖుర్ఆన్‌కు సరిరాదు. ఇది అల్ హకం అంటే అంతిమ నిర్ణయం. ముహమ్మద్ అంటే సర్వ మార్గదర్శనానికి సంగ్రహ రూపం. ఖుర్ఆన్‌లో ప్రతివాదానికి తగిన సమాధానమున్నది. శత్రువుల శక్తియుక్తులను చెల్లాచెదురు చేసి ఓడించే సామర్థ్యం ఈ పుస్తకం నిండా పరచుకొని ఉన్నది. ఏది వుందో, ఏది కావలసి ఉందో, ఈ పుస్తకంలో గంభీరంగా చెప్పబడి ఉంది. ముందు నుంచి కాని, వెనుక నుంచి కాని ఈ పుస్తకాన్ని అసత్యం తాకలేదు. చేరుకోలేదు. సర్వశక్తిమంతమైన దివ్యజ్యోతి ఈ పుస్తకం.

*(ఖుత్బా ఇల్హామియా-రూహాని ఖజాయిన్ సంపుటి: 16 పుట: 103)*

విజ్ఞానాంతసాగరం ఈ అద్భుతమైన పవిత్ర ఖుర్ఆన్ అని అందరూ తెలుసుకోవాలె. అందులోని పరమ సత్యాలు, తత్వజ్ఞాన నిధులు, అన్ని భాషల వారికీ అన్ని జాతులవారికీ వాటిని మనం వర్తింపచేయవచ్చు. భారతీయులనైనా, పర్షియనులనైనా, అమెరికనులనైనా, ఐరోపా వారినైనా, మరే ఇతర దేశం వారినైనా నిరాయుధులను చేస్తుంది. మారు మాట్లాడకుండా చేస్తుంది. రక్షించుకోలేని వారుగా చేస్తుంది. పవిత్ర ఖుర్ఆన్ మారుతున్న కాలానికి అనుగుణంగా అర్థాలను స్పష్టపరుస్తుంది. ప్రతి యుగంలో ఎదురయ్యే అపార్థాలకూ, భ్రమ ప్రమాదాలకూ, సైనికుని వలె ఎదురొడ్డి నిలుస్తుంది. పరమ సత్యాలకూ, నిర్దుష్టమైన యదార్థాలకూ ఖుర్ఆన్ మనికిపట్టు. కాకుంటే ఒక పరిపూర్ణమైన అద్భుతంగా నిలిచి ఉండేది కాదు.

*(ఇజాల ఔహాం భాగం 1-రూహాని ఖజాయిన్ సంపుటి: 3 పుట: 255, 256)*

పవిత్ర ఖుర్ఆన్ ఒక మహా అద్భుతం. ఎన్నడూ లేనిది ఇక

ముందెన్నడూ ఉండనిది. అది కురుస్తున్న ఆశీస్సులను పొందేకాలం అనంతం. ఇస్లాం పవిత్ర ప్రవక్త (అల్లాహ్ అతనికి శాంతిని ప్రసాదించుగాక) కాలంలో అది మహోజ్వలంగా ఉండేదో, అన్ని కాలాల్లోనూ అంత మహోజ్వలంగా వుంటుంది. మానవుని భాష, అతని ధోరణికి, అతని నిశ్చితాభిప్రాయానికి పరిమితమై వుంటుంది. అతని సంస్కారం, అతని అభిలాష, అతని మనో నిశ్చయం ఎంత గొప్పగా వుంటాయో అతని భాషలో అంత స్పష్టంగా కనిపిస్తాయి. దేవుడు ప్రకటించిన అంశాలకు కూడా ఇది వర్తిస్తుంది. ఆ అంశాలను అర్థం చేసుకోవడానికి జిజ్ఞాసువు ఎంత ప్రయత్నం చేస్తే అంత గొప్పగా దేవుని సందేశంలోని పరమార్థం అవగతమవుతుంది. దేవుడు ప్రవక్తకు అందించిన సందేశం మహోదాత్తమైనది. అందుకే ఈ విషయంలో ఎవడు కూడా అతనికి సమానుడు కాజాలడు.

*(మల్ఫూజాత్ సంపుటి:3 పుట:57)*

మేము సత్యాన్ని ప్రకటిస్తాము. ఎన్నడూ వెనుకాడము. ముహమ్మద్ ప్రవక్త (అల్లాహ్ అతనికి శాంతిని, ఆశీస్సులను ప్రసాదించుగాక) పుట్టి వుండకపోతే, పవిత్ర ఖుర్ఆన్ సందేశం అతనికి అంది వుండకపోతే ఆయన పరమాద్భుత శక్తియుక్తులను మన పెద్దలు చూసివుండకపోతే, గతంలోని మన ఆధ్యాత్మిక నాయకులు, ఇప్పుడున్న మనం చూసి వుండకపోతే, బైబిల్‌లో చెప్పినదాన్ని మాత్రమే ఆధారంగా చేసుకొని మోసెస్, జీసెస్ ఇంకా వారికి పూర్వం వున్న ప్రవక్తను దేవుడు అనుగ్రహంతో ప్రవక్తలుగా నిర్దేశించి పంపినాడని మనకు తెలిసి వుండేది కాదు. పవిత్ర ఖుర్ఆన్ చేసిన ఆధ్యాత్మిక ఉపకృతిని మనం గుర్తించవలసి వున్నది. ఖుర్ఆన్ ప్రతి యుగంలో తన వెలుగులను చిమ్మింది. పవిత్ర ఖుర్ఆన్ కాంతి ప్రజ్వలించింది. ఆ కాంతి వెలుగులోనే మనం గత కాలం లోని ప్రవక్తల సత్యాలను గూర్చి తెలుసుకోగలుగుతున్నాము. ఈ ఉపకారం మనల్నే కాదు, ఆదం నుంచి జీసెస్ వరకున్న ప్రవక్తలందరికీ లభించింది.

పవిత్ర ఖుర్ఆన్ ప్రాదుర్భావానికి పూర్వం వున్న ప్రవక్తలందరికి లభించిది.

*(బరాహీనె అహ్మదియ్య ఉప అధోదీపిక-రూహాని ఖజాయిన్ సంపుటి:1 పుట:290)*

నేడు మనకు దొరకిన దైవగ్రంథాలన్నింటిలో ఖుర్ఆన్ ఒక్కటే దేవుని స్వంత వాక్యాలలో వచ్చినది. అన్ని వాదాలను తిరస్కరించి ఇది నిరూపించబడినది. మోక్షాన్ని గూర్చి ఈ గ్రంథం ప్రతిపాదించిన సిద్ధాంతం మానవ ప్రకృతిని నడిపించేది. ఇది ప్రతిపాదిస్తున్న సిద్ధాంతాలు పరిపూర్ణములు. చక్కని పునాదులపై నిలిచినవి. శక్తివంతమైన, ప్రశ్నించుటకు వీలు లేని సాక్ష్యాధారాలతో ఇది ప్రతిపాదించిన సూత్రాలు నిల్చి ఉన్నవి. సత్యాన్ని మాత్రమే ఆధారం చేసుకొని ఇందలి నిషేధాలు నిలిచి ఉన్నవి. వినూత్న కల్పనలకూ, పశుపక్ష్యాదుల ఆరాధనలకూ, విగ్రహారాధనలకూ దీని ఉపదేశములు పూర్తిగా భిన్నమైనవి. దేవుని ఏకత్వాన్ని, దేవుని మహత్యాన్ని నిరూపిస్తున్న గ్రంథం ఇది. ఈ పుస్తకంలో సమగ్రమైన, యధార్థమైన అంశమే ఉన్నది. ఇదే దీని వైశిష్ట్యం. దేవుని ఉపదేశాలే ఇందులో ఉన్నవి. దేవుని పట్ల సమైక్య భావమే ఇందులో వున్నది. ఇందులో ఏ దోషమూ లేదు. ఏ అనుమానమూ లేదు. ఏ సందేహము లేదు. పవిత్రుడైన సృష్టికర్తపై ఏ విధమైన ఆరోపణలూ లేవు. ఈ గ్రంథములో ఇది ఏ సిద్ధాంతాన్ని కూడా బలవంతంగా రుద్దాలని అనుకోదు. అయితే ఇందులో ప్రతిపాదింపబడిన సత్యాన్ని తర్కం ద్వారా నిరూపించాలని ఉద్దేశిస్తుంది. తన ఆశయాలను బలమైన సాక్ష్యాధారాలతో నిరూపించాలను కుంటుంది. ఈ గ్రంథం ప్రతిపాదిస్తున్న ప్రతి సిద్ధాంతానికి స్పష్టమైన వివరాలను అందిస్తుంది. ఇది మానవునితో నిశ్చితమైన విశ్వాసాన్ని యదార్థాల అవగాహననూ కలుగజేస్తుంది. మానవుని విశ్వాసాలను, ఆచారాలను, మాటలను, పనులను కలుషితం చేసే దోషాలను, ఆశోచాలను, అక్రమాలను చక్కని పరిశీలనా పద్ధతితో తొలగిస్తుంది. పవిత్ర ఖర్ఆన్ మనిషిలో, మానవత్వపు విలువలను పెంపొందించే మర్యాదలను ఉపదేశిస్తుంది. ఈనాడు ప్రపంచంలో

చెలరేగిన అవినీతిని సవాల్ చేస్తుంది. దీని బోధనలు సూటివి. శక్తిమంతములైనవి. సంతులితమైనవి. నైసర్గిక సూత్రాలకు అద్దం పట్టుతున్నవి. ఇవి అంతశ్చక్షువులకు సూర్యకాంతితో సమానమైనవి. హృదయ సంస్కార అవలోకన సమర్థమైనది.

*(బరాహీనె అహ్మదియ్య-రూహాని ఖజాయిన్ సంపుటి:1 పుట:81,82)*

1. సమస్త కాంతుల కంటే గొప్ప కాంతిగా పవిత్ర ఖుర్‌ఆన్ కాంతి తేలినది. ఈ కాంతుల నది వెలువడుటకు కారకుడైన వ్యక్తి పవిత్రుడు.

2. దైవ ఏకత్వ మొక్క వాడిపోవుచుండెను. కాని దైవ మహిమతో ఈ స్పష్టమైన పవిత్ర చెలిమ వెలువడినది.

3. ఓ దైవమా! ఇది నీ గ్రంధమా లేక ఒక ప్రపంచమా! అనివార్యమైన ప్రతిది ఇందులో లభ్యమైనది.

4. విశ్వమంతటిని అన్వేషించినాము, సమస్త దుకాణములను వెతికినాము. కాని విజ్ఞాన పానీయము గలదిగా ఈ ఒక్క పాత్ర మాత్రమే తేలినది.

5. యావత్ జగత్తులో ఏ కాంతితో దీనిని పోల్చడం సాధ్యమగును? ఎందుకనగా ప్రతి విషయములో, ప్రతి లక్షణములో అది అరుదైనదిగా తేలినది.

6. మూసా కఱ్ఱయే మహిమ అని గతములో మేము భావించితిమి. కాని గమనించగా దీని (ఖుర్‌ఆన్) ప్రతి అక్షరము అద్భుతమని తేలినది.

7. చూడలేని గుడ్డి వారిదే ఈ దోషం. లేక పోతే ఒక వంద సూర్యుల కాంతి కంటే అధికమైన వెలుగుతో ఆ కాంతి ప్రకాశించెను.

8. ఈ కాంతికి చేరువగా వుండి కూడా వాళ్ల మనస్సులు గుడ్డివైపోయిన వారి జీవితం ఈ ప్రపంచములో శోకమయమే కదా.

*(బరాహీనె అహ్మదియ్య భాగం 3 ఉప అధోదీపిక-రూహాని ఖజాయిన్ సంపుటి:1 పుట:305,306)*

1. వినండి! నా ప్రియతములారా! ఖుర్‌ఆన్ లేనిది మనిషి సత్యాన్ని

అందుకోలేదు.

2. ఇది అనుక్షణం మనస్సును వెలుగుతో నింపుతుంది. ఇది మనిషిని పూర్తిగా పవిత్రుణ్ణి చేస్తుంది.

3. దీని శుభలక్షణాలను పొగడకుండా ఎలా తప్పించుకోగలను ? అది ఈ జీవితానికి మరో జీవితాన్ని ప్రసాదిస్తుంది.

4. చూడండి! ఇది సూర్యుని వలె పరిపూర్ణ కాంతితో ప్రకాశిస్తుంది. ఎవరైనా ఈ కాంతిని ఎలా కాదనగలుగుతారు ?

5. దీని లోని ప్రతి పదం ఒక వివేకాసాగరం. ఇది భగవత్ ప్రేమతో నిండిన పాత్రను అందిస్తుంది.

6. కష్టాలలో యున్న వ్యక్తులందరికి ఇదే ఒక చికిత్స. దేవుణ్ణి చేరడానికి దేవుడే ఇచ్చిన సంకేతం ఇది.

7. మనకు దారి చూపే సూర్య బింబం ఇదొక్కటే. మనం చూసినంత వరకు మన హృదయాలను స్వాధీనం చేసుకోగలది ఇదొక్కటే.

8. దీని వ్యతిరేకులు చెప్పుచున్న విషయములన్నియు యదార్థముగా అర్థరహితమైనవే.

*(బరాహీనె అహ్మదియ్య భాగం 3 ఉప అధోదీపిక-రూహానీ ఖజాయిన్ సంపుటి:1 పుట:299,300)*

## ప్రకాశనం

సర్వశక్తిమంతుడైన దేవుడు అజ్ఞాతమైన విషయాన్ని తన దాసునికి తెలియ చేయాలనుకుంటున్నప్పుడు, ఆ దాసుడు కోరినా, కోరకపోయినా దేవుడు అతనికి నిస్పృహా వస్థను కలిగిస్తాడు. ఆ స్థితిలో ఆ దాసుడు తన పరిసరాల పరిజ్ఞానాన్ని కోల్పోతాడు. సరస్సులో అడుగంటే వరకు మునకవేసిన వాని వలె అతడు పూర్తిగా తనంతకు తానే తన స్థితిని కోల్పోతాడు. నిస్పృహుడు అవుతాడు. తన ఉనికినే కోల్పోతాడు. చివరకు అతడు ఈ నిస్పృహకు అతీతుడై ప్రజ్ఞా స్థితికి చేరుకుంటాడు. ఆ స్థితి అత్యంత దర్శనీయమైనది. సంతులనాత్మకమైనది. సమ్యక్యభావ

పటిష్టమైనది. విచిత్రానుభవం ఇది. సమున్నతమైనది. మాటలకు అందనిది. అనిర్వచనీయమైనది. అంతర్ జ్ఞానంతో ప్రవహిస్తున్న నది వంటిది ఈ అనుభవం. ఈ అనుభవం వల్లనే, నిస్పృహ వస్థలో కలిగే ఈ అనుభవం వల్లనే, దాసుడు దేవుని నుంచి ఎన్నో ప్రశ్నలకు సమాధానాలను పొందుతాడు. ఏ ఇతర ప్రయత్నం వల్ల మానవుడు సాధించలేని జ్ఞానాన్ని ఈ స్థితిలోనే దేవుని నుంచి పొందుతాడు. మానవుని ప్రార్థనకు, దేవుని అనుగ్రహానికీ ఒక రూపకల్పన జరుగుతుంది. ఈ సందర్భములోనే మానవునికి దేవుణ్ణి చూస్తున్నాననే అనుభూతి కలుగుతుంది. ఈ ప్రపంచంలోనే వుండి దైవ దర్శనం చేసుకుంటున్నాననే అనుభవం కలుగుతుంది. ఈ విధంగా మానవుడు లౌకిక పారలౌకిక స్థితిగతులతో సంబంధాలను ఏర్పరచుకుంటాడు.

*(బరాహీనె అహ్మదియ్య ఉప అధోదీపిక-రూహాని ఖజాయిన్ సంపుటి:1 పుట:260-262)*

ఐదవ విధమైన ప్రకాశన పద్ధతి ఇట్లు గలదు. దీనికి స్వీయానుభూతితో సంబంధం లేదు. ఈ పద్ధతిలో తెర వెనుక నుంచి ఎవరో మాట్లాడుతున్నట్లు వినిపిస్తుంది. ఈ ధ్వని నిరతిశయానందంతో హృదయాన్ని ఓత ప్రోతం చేస్తున్నట్లుగా వుంటుంది. ఈ ధ్వని ఆకస్మికంగా వినబడినప్పుడు మానవుని హృదయం గంభీరమైన ఆలోచనలకు తావలంగా వుండవచ్చును. ఈ ధ్వని వినపడగానే ఈ ధ్వని ఎక్కడిది ? తనను ఉద్దేశించి పలుకుతున్నది. ఎవరని ఆశ్చర్యం కలుగుతుంది. విస్మితుడై అతడు పరిసరాలను చూస్తాడు. అప్పుడతనికి తెలిసి వస్తుంది. ఆ ధ్వని ఒక దేవదూతదని. ఏదైనా ఒక సమస్యలో, మహా దుఃఖంలో మనిషి చిక్కుకున్నప్పుడు ఈ ధ్వని ఒక అనంత తరంగంలా వస్తుంది.

*(బరాహీనె అహ్మదియ్య అధోదీపిక-రూహాని ఖజాయిన్ సంపుటి:1 పుట:287)*

కొంత వెలుగున్న వారికి మరింత వెలుగు దొరుకుతుంది. ఏమి

లేని వానికి ఏమి దొరకదు. వెలుగును చూడగలిగిన సామర్థ్యం ఉన్నవానికే సూర్యుని వెలుగు లభిస్తుంది. కనుచూపే ఆనని వాడు సూర్యుణ్ణి చూడలేడు. అదే విధంగా లోచూపు లేనివాడు వెలుపలి నుంచి వస్తున్న జ్ఞానాన్ని అందుకోలేడు. ఈ లోచూపు ఎవరికి సమధికంగా వుంటుందో వెలుపలి నుంచి జ్ఞానాన్ని అంత సమధికంగా సంపాదించుకోగలుగుతాడు.

*(బరాహీనె అహ్మదియ్య అధోదీపిక-రూహాని ఖజాయిన్ సంపుటి: 1 పుట: 195, 196)*

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తఆలా ఈ విచిత్ర విశ్వాన్ని మూడు భాగాలుగా విభజించినాడు. మొదటిది. మూర్తిమంతమైనది. కన్నులతో, చెవులతో, ఇతర జ్ఞానేంద్రియాలతో తెలుసుకోదగినది. సాధనాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా తెలుసుకోదగినది. రెండవది. గుప్తమైనది. ఊహతో తెలుసుకోదగినది. తర్కంతో తెలుసుకోదగినది. మూడవది. గుప్తమైన ప్రపంచాని కంటె పరమైనది. ఊహకు కూడా అందనిది. దీని ఉనికిని ఎరిగినవారు కొందరే. కేవలం దేవుని సందేశం వల్లనూ, దివ్యదృష్టి వల్లనూ దీనిని తెలుసుకోవడానికి వీలుంది. మరే ఇతర పద్ధతి వల్లనూ ఇది సాధ్యం కాదు. మార్పులకు లోనుగాని దైవ సంకల్పం ప్రకృతి యందు నిక్షిప్తమై వున్నది. సృష్టికి సంబంధించిన మొదటి రెండు విధాలైన విశ్వాలను అర్థం చేసుకోవడానికి దేవుడు మానవునికి శక్తిని ప్రసాదించినాడు. మూడో విధమైన విశ్వాన్ని సందర్శించడానికి దేవుడు మానవునికి సాధనాలను సమకూర్చినాడు. దివ్యదృష్టి, దేవుని సందేశం అనేవే ఈ సాధనాలు. ఏ యుగంలో కూడా ఈ సాధనాలు మానవునికి ఉపయోగపడలేదని చెప్పడానికి వీలు లేదు. యోగ్యత ఉన్నవారికి ఇవి ఎప్పుడూ ఉపయోగ పడుతూనే వుండేవి. ఇక ముందు కూడా ఇవి ఉపయోగపడుతూనే వుంటాయి.

*(సుర్మ చశం ఆరియా అధోదీపిక-రూహాని ఖజాయిన్ సంపుటి: 2 పుట: 127, 128)*

## మా సిద్ధాంతాలు

మా సిద్ధాంతానుసారం. لَآاِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

"లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్రసూలుల్లాహ్"

అల్లాహ్‌కు మించిన దేవుడు లేడు. ముహమ్మద్‌కు మించిన సందేశహరుడు లేడు. ఇది మా విశ్వాసం. ఈ భూమిలో ఉన్నంత వరకు మరి ఈ ప్రపంచాన్ని దాటి మరో ప్రపంచానికి చేరే వరకు మా ఆధ్యాత్మిక నాయకడు, మా గురువు ముహమ్మద్ అని మా విశ్వాసం. ముహమ్మద్ ప్రవక్తలందరిలో ఉత్తముడు. ఆయన ప్రయత్నాల వల్ల సమగ్రతను సాధించగలిగింది మతం. దేవుణ్ణి చేరుకోవడానికి సరియైన మార్గాన్ని ప్రసాదించింది అతడే. పవిత్ర ఖుర్‌ఆన్ అన్ని దైవ గ్రంధాల కంటే శ్రేష్టమని మా దృఢ విశ్వాసం. ఖుర్‌ఆన్ బోధనల నుంచి ఏ అంశాన్ని కూడా తీసివేయడానికి వీలు లేదు. ఏ అంశాన్ని కూడా కలపడానికి వీలు లేదు. ఖుర్‌ఆన్ ఆజ్ఞలకు, ఖుర్‌ఆన్ నిర్ణయాలకు ఏ విధమైన చేర్పులూ, తీసివేతలూ సాధ్యం కావు. ఖుర్‌ఆన్ నిర్ణయాలను ఎవడూ మార్చలేడు. ఈ విశ్వాసానికి విరుద్ధంగా ప్రవర్తించేవాడు మా దృష్టిలో, ఇస్లాంను నమ్మేవారి దృష్టిలో నమ్మదగినవాడు కాడు.

*(ఇజాల ఔహామ్-రూహాని ఖజాయిన్ సంపుటి:3 పుట:169,170)*

అల్లాహ్ తఆలా తప్ప మరో ఆరాధ్య దైవము లేదని సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అతని ప్రవక్త, సర్వోన్నత సందేశహరుడని మేము విశ్వసించుతాము. దేవదూతలు నిజమే, ప్రళయ దినమున పునరుజ్జీము సత్యమే, ప్రళయ దినమున ప్రశ్నోత్తరాలు నిజమే, స్వర్గము నిజమే, నరకము నిజమేనని మేము విశ్వసించుతాము. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తఆలా ఉపదేశించినది, మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించినది పైన తెలిపినదాని ప్రకారము నిజమేనని మేము విశ్వసించుతాము. ఈ ఇస్లాం శాసనములో కొంతైనా తగ్గించిన లేదా ఎక్కువ చేసిన వ్యక్తి లేదా విధులను విడిచిన, చేర్పులకు పునాది

వేసిన వ్యక్తి అవిశ్వాసుడు, ఇస్లాంను వీడిన వాడని మేము విశ్వసించుతాము. ఈ పవిత్ర వాఖ్యము لَآ اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ ను హృదయపూర్వకముగా విశ్వసించవలెనని, దీనిపైనే మరణించవలెనని మేము మా సంఘమును ఆదేశించుచున్నాము. పవిత్ర ఖుర్ఆన్ ద్వారా ఋజువైన సమస్త ప్రవక్తలు, సకల గ్రంధములను విశ్వసించవలెను. ఉపవాసము, ప్రార్థన (నమాజ్), దానము (జకాత్) హజ్ యాత్ర, అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త విధించిన సర్వ కర్తవ్యములను అర్థము చేసుకొని సర్వ నివారణలను నివారణలుగా భావించి సరియైన రీతిలో ఇస్లాంనకు బద్ధులై యుండవలెను. గత సత్పురుషులు విశ్వాస, ఆచరణ పరంగా ఏకాభిప్రాయమునకు వచ్చిన విషయములన్నటిని, అహ్లె సున్నత్ ఏకాభిప్రాయము తెలిపిన ఇస్లాం అనబడు విషయములన్నిటిని నమ్ముట అనివార్యము. ఇదే మా ధర్మమని మేము భూమ్యాకాశములను ఈ విషయములో సాక్ష్యముగా చేర్చుచున్నాము.

*(అయ్యాముస్సులహ్-రూహాని ఖజాయిన్ సంపుటి: 14 పుట: 323)*

ప్రజలారా! తూర్పున గానీ, పశ్చిమంలో గానీ నివసిస్తున్న మానవాత్మలారా! నేటి ప్రపంచంలో ఒకే ఒక్క మతం సరి అయినది. అదే ఇస్లాం. ఖుర్ఆన్‌లో చెప్పబడిన దేవుడే నిజమైన దేవుడు. శాశ్వతమైన, ఆధ్యాత్మిక జీవితం గల ప్రవక్త ఒక్కడే. ప్రకాశవంతమైన, పవిత్రమైన, సింహాసనాన్ని అధీష్టించినవాడు అతడే, అతడే ముహమ్మద్ ప్రవక్త. దేవుని నిర్దేశం ప్రకారం అవతరించిన ప్రవక్త (అల్లాహ్ అతనికి శాంతిని, ఆశీస్సులను ప్రసాదించుగాక).

*(తిర్యాఖుల్ ఖులూబ్-రూహాని ఖజాయిన్ సంపుటి: 15 పుట: 141)*

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశయం

పునర్జీవాన్ని ప్రసాదించగల ఒక వ్యక్తి కోసం ప్రజలు వెతుకుతున్నట్లుగా నేను కలగన్నాను. వారిలో ఒకడు ముందుకు వచ్చి నా వైపుకు వ్రేలును చూపి ఇలా ప్రకటించినాడు. "అల్లాహ్ దూతను

ప్రేమిస్తున్న మనిషి ఇతడే" పునర్జీవనం కోసం నిర్దేశించబడిన వ్యక్తి ప్రవక్త ప్రేమను పొందవలెనని, అదే ప్రధాన లక్షణమని వారికి అర్థం అయినది. ఆ ప్రవక్తకు అల్లాహ్ శాంతిని, ఆశీస్సులను ప్రసాదించుగాక. ఆ ప్రజల అభిప్రాయానుసారం నేను నిశ్చయంగా ఆ లక్షణాలను కలిగివున్నాను.

(బరాహీనె అహ్మదియ్య ఉపఅధోదీపిక-రూహాని ఖజాయిన్ సంపుటి: 1 పుట: 598)

ఈ ప్రపంచం నన్ను స్వీకరించదు. ఎందుకంటే నేనీ ప్రపంచానికి సంబంధించిన వాడిని కాను. కాని పారలౌకిక జ్ఞానం ఉన్నవారు నన్ను స్వీకరిస్తారు. నన్ను నిరాకరించే వారు నన్ను పంపిన వాణ్ణే నిరాకరిస్తున్నారు. నన్ను అనుసరించినవాళ్ళు నేను ప్రాతినిధ్యం వహిస్తున్న వాణ్ణి అనుసరిస్తున్నారు. నన్ను చేరిన వారిని నా చేతిలో ఉన్న కాగడా జ్యోతిష్మంతులను చేస్తుంది. కాని అనుమానాలు, సందేహాల వలన దూరము పోవు వ్యక్తి అంధకారములో పడవేయబడును. నేనీ యుగంలో చొరరాని దుర్గాన్ని. నా పక్షం వహించిన వారిని దొంగలు, దోపిడిదారులు దోచుకోలేరు. క్రూరమృగాలు హానిని కలిగించలేవు.

*(ఫతహ్ ఇస్లాం-రూహాని ఖజాయిన్ సంపుటి: 3 పుట: 34)*

నా జీవితాన్ని తన హస్తాల్లో పెట్టుకున్న సర్వశక్తిమంతుడైన ఆ దేవుడే నాకు సాక్షి. అందరిని పరిశీలించి పవిత్రమైన ఖుర్ఆన్‌లో నిక్షిప్తమై ఉన్న జ్ఞానాన్ని అవగతం చేసుకునే శక్తిని నాకు అతడు ప్రసాదించినాడు. సంప్రదాయ బద్ధులైన మౌల్వీలలో ఎవడు కాని నన్ను ఎదిరిస్తే, మాటిమాటికి నా ఆహ్వానాన్ని తిరస్కరిస్తే పవిత్ర ఖుర్ఆన్‌ను ప్రదర్శించే నా యోగ్యతను ధిక్కరిస్తే దేవుడు నిశ్చయంగా అతని ప్రయత్నాలను విఫలం చేస్తాడు. అతని మౌఢ్యాన్ని బట్టబయలు చేస్తాడు. అందుకే ఖుర్ఆన్‌ను అర్థం చేసుకునేందుకు నాకున్న శక్తి ఆ దేవుడు ప్రసాదించడం అతని లక్షణం. మహిమాన్వితుడైన అల్లాహ్ యందు నాకు పరిపూర్ణ విశ్వాసం వున్నది. అల్లాహ్ అనుగ్రహం వల్ల నా ఈ ప్రకటన నిజమైనదని

లోకానికి తెలిసివస్తుంది.

*(సిరాజె మునీర్-రూహానీ ఖజాయిన్ సంపుటి: 12 పుట: 41)*

నేను ఒంటరిని కాను. ఆ దేవుడు నాకు తోడున్నాడు. అతని కంటె దగ్గరగా నన్నెవ్వడూ చేరలేడు. అతని అనుగ్రహం వల్లనే నాకు ప్రేమించే హృదయం లభించింది. ఎన్ని కష్టాలు వచ్చినా అతని ఆశయాలు నెరవేర్చడానికే నేనెప్పుడూ సిద్ధంగా ఉంటాను. నిర్మల హృదయంతో, ఉత్సాహంతో ఇస్లామీ విశ్వాసాన్ని, ఇస్లామీ విజయాన్ని సాధించడానికి ప్రయత్నం చేస్తాను. ఇదంతా సాధించాలనే ఉద్దేశంతో నన్ను అతడు నియమించినాడు. ఈ ఆశయ సాధన ప్రయత్నం నుంచి నన్నెవ్వడూ మరల్చలేడు.

*(ఆయిన కమాలాతె ఇస్లాం-రూహానీ ఖజాయిన్ సంపుటి:5 పుట :35)*

ఆంతరంగికంగాను, బహిరంగంగాను దేవుడు నాపై వర్షించిన ఆశీస్సులను నేను గణించలేనన్న సంగతి, ధర్మబద్ధుడైన వ్యక్తికి తృప్తిని కలిగిస్తుంది. నాకు దివ్యజ్ఞానం లభించిందని ప్రకటించినప్పుడు నేను చిన్నవాడను. నేనిప్పుడు పెద్దవాడిని అయినాను. నేను ప్రకటించిన తరువాత ఇరవై ఏళ్లు గడిచినవి. నా కంటె తక్కువ వయస్సు వున్న వాళ్లు మరణించినారు. కాని ఆ దేవుడు నాకీ పండు ముసలి వయసును ప్రసాదించినాడు. నాకు అతడు గురువు. నాకెదురవుతున్న అన్ని కష్టాల్లోనూ సహాయం చేయడానికి అతడే చాలినవాడు. అల్లాహ్‌పై అబద్ధమైన ఆరోపణలు చేసేవానికి ఈ లక్షణాలు వుంటాయా ? చెప్పండి నాకు.

*(అంజామె ఆథం - రూహానీ ఖజాయిన్ సంపుటి: 11 పుట: 50)*

## సంఘ స్థాపనోద్దేశాలు, ఉపదేశములు

మిత్రులారా ! నాతో కలిసి వస్తున్నందుకు దేవుడు తనకు ప్రీతికరములైన పనులను చేసే శక్తిని నీకు నాకూ ప్రసాదించుగాకా. ఈనాడు మీ సంఖ్య అతి స్వల్పం. మీ పట్ల అసహ్యభావం ఉన్నది. మీకిది పరీక్షా

కాలం. అనాది నుంచి ఉన్న ఏర్పాటు ప్రకారం దేవుని ఆజ్ఞను అనుసరించి సర్వదిశల నుంచి మీరు ఉద్యమించాలె. పలు విధాలుగా మీరు కష్టపడతారు. మీకు భీతాహం ఎదరవుతుంది. అన్ని విధాల మీరు దీనిని ఎదుర్కొనవలసి వుంటుంది. తన నాలుకతో, తన చేతులతో మిమ్ములను కష్టపెట్టేవాడు ఇస్లాంను సేవిస్తున్నాననే నమ్మకంతో కష్టపెడతాడు. దైవం కూడా మిమ్మల్ని అనేక విధాల పరీక్షిస్తుంది. అందుకే సావధానంగా వినండి. శుష్కవాదం వల్ల, ఎగతాళికి బదులు ఎగతాళి వల్ల , దూషణకు బదులు దూషణ వల్ల విజయాన్ని సాధించలేరు. మీరు ఈ దారిని అనుసరిస్తే మీ హృదయాలు కఠోరమవుతాయి. మీకేమి లభించదు. దేవుని నిరాదరణకు కారణమయ్యే మాటలే మిగిలిపోతాయి. కనుక మానవుల శాపానికీ దేవుని శాపానికీ మీరు గురి అయ్యే విధానాన్ని మీరు అవలంభించకండి.

*(ఇజాల ఔహాం–రూహానీ ఖజాయిన్ సంపుటి:3 పుట:546,547)*

దేవుడు మిమ్ములను వ్యర్థంగా వదిలేస్తాడని ఒక్క క్షణమైనా అనుకోవద్దు. మీరు నిజానికి దేవుడిచే భూమిలో నాటబడిన విత్తనం. ఈ విత్తనం మొలకెత్తుతుంది. పెరుగుతుంది. అన్నివైపులా శాఖోపశాఖలుగా విస్తరిల్లి ఒక మహా వృక్షంగా రూపొందుతుందని దేవుడు ప్రకటించినాడు.

దేవుని సందేశాన్ని విశ్వసించినవాడు తనకు ఎదురౌతున్న కష్టాలకు భయపడకూడదు. కష్టాలు రావడం అవసరమే. అప్పుడే అల్లాహ్‌కు తెలుస్తుంది ఎవరు విశ్వాసపాత్రులో, పరీక్షా సమయంలో ఎవరైనా తడబడితే దేవునికి కించిత్తయినా నష్టం లేదు. అతని దురదృష్టం అతన్ని నరకానికే పంపుతుంది. చివరిదాకా కష్టాలు, నష్టాలను ప్రమాదాలను ఎదుర్కొంటూ ఎవరు ముందుకు సాగిపోతారో తబడక ఇక్కట్లను ఎదుర్కొంటారో, వివిధ జాతులు ఎవరిని అపహసిస్తాయో, ఎవరిని నిరాదరిస్తాయో వారే చివరకు విజయాన్ని సాధిస్తారు. అల్లాహ్ అనుగ్రహ ద్వారాలు వారిని ఆహ్వానించడానికి సిద్ధంగా ఉంటాయి.

ఈ విధంగా దేవుడు ఈ అంశాన్ని అనుయాయులకు తెలుపమని

నన్ను అదేశించినాడు. అనుయాయుల్లో ఎవరు విశ్వసించినారో, మరెవ్వరు విశ్వాసంలో లౌకిక కాంక్షలు కలిగి లేరో, ఎవరు పిరికివారు కారో, ఎవరు డాంబికులు కారో, ఏ స్థితిలోను ఎవరి విధేయతకు లోపం కలుగదో అట్టివారే దేవుని ప్రేమకు పాత్రులవుతారు. సత్యపథంపై వారు పయనిస్తున్నారని దేవుడు ప్రకటిస్తాడు.

*(అల్ వస్సియత్-రూహానీ ఖజాయిన్*
*సంపుటి: 20 పుట: 309)*

మీరు మొండిపట్టుతో అన్యాయానికి ఒడిగట్టి సత్యానికి హాని కలిగించకండి. సత్యాన్ని స్వీకరించండి. బాలుడు చెప్పినా సరే! సత్యమైతే స్వీకరించండి. అదే విధంగా మీ శత్రువు అన్న మాటలో సత్యముంటే మీ శుష్కవాదాన్ని కట్టిపెట్టి అతని మాట వినండి. దృఢంగా సత్యాన్నే నమ్మండి. నిజమైన సాక్షినే నమ్మండి. అప్పుడు చూడండి దేవుడు మిమ్మల్ని ఎలా హర్షిస్తాడో. فَاجْتَنِبُوا الرِّجْسَ مِنَ الْأَوْثَانِ وَاجْتَنِبُوا قَوْلَ الزُّوْرِ (అల్ హజ్: 31) అనగా కనుక అపవిత్రమైన విగ్రహములతో దూరముండుము. అబద్ధములాడకుము. గర్హనీయమైన, ఘోరమైన విగ్రహారాధనను విడిచిపెట్టండి. విగ్రహారాధన కంటె పాపభరితమైన అసత్యకథనాన్ని విడిచిపెట్టండి. యదార్థమైన మీ లక్ష్యానికి దూరంగా వుంచేది మీ దారిలో నిలిచిన విగ్రహమే అని నమ్మండి. మీ మిత్రులకు, మీ తండ్రులకు మీ సోదరులకు నష్టం కలిగించేదేదైనా సరే సత్యమైన సాక్ష్యాన్నే నమ్మండి. మీరు న్యాయం చేస్తున్నప్పుడు మీకు అడ్డు తగులుతున్న వానితో విరోధం పెట్టుకోకండి.

ఒకరి పట్ల ఒకరు లోభంతో ప్రవర్తించకండి. పగ మానుకోండి. ఈర్ష్యను ఔదాసీన్యాన్ని పరిత్యజించండి. పవిత్ర ఖుర్ఆన్ బోధనలను రెండు ముఖ్యమైన భాగాలుగా విభజించవచ్చు. మొదటిది దేవుని పట్ల సమైక్య బావం. అతని పట్ల ప్రేమ, అతని పట్ల విధేయత, అతని పేరే మహోన్నతం. రెండవది. మీ సోదరులతో, సాటి మానవులతో దయతో

వ్యవహరించడం.

*(ఇజాల ఔహామ్-రూహాని ఖజాయిన్ సంపుటి:3 పుట:550)*

సత్యమును అలవర్చుకొనుము. మీ హృదయములలో ఏమున్నదో అతడు చూస్తున్నందున సత్యమునే అలవర్చుకొనుము. మానవుడు అతన్ని కూడా మోసము చేయగలడా? అతని ఎదుట కూడా కుట్రలు ఫలించునా?

*(ఇజాల ఔహామ్-రూహాని ఖజాయిన్ సంపుటి:3 పుట:549)*

నా సంఘానికి చెందిన వారమి అనుకుంటున్న వాళ్లంతా సావధానంగా వినండి. మీరే స్వర్గంలో నా సంఘం వారుగా గుర్తింపబడతారు. కనుక ప్రతి దినం మీరు అయిదు సార్లు ప్రార్థనలు చేయండి. మీ కళ్లతో దేవున్ని చూస్తున్నామన్న భావంతో చేయండి. నిర్మల మనస్సులతో ఉపవాస దినాలను అల్లాహ్ కొరకు పాటించండి. విధి పూర్వకంగా ఉపవాస దినాలను నిర్వర్తించండి. మీలో ప్రతి ఒక్కడు "జకాత్" (దానం)ను ఆచరించాలే. అంటే దానం చెయ్యాలే. అదే విధంగా ప్రతి ఒక్కడు హజ్ యాత్ర చెయ్యాలే. హజ్ యాత్ర చెయ్యలేని పరిస్థితి కలిగితేనే తప్ప యాత్ర చెయ్యకుండా ఉండకూడదు. మంచి విధానాలను అనుసరిస్తూ మంచి పనులను చేయండి. అన్ని శక్తియుక్తులను ఉపయోగించి కల్మషాన్ని నిరోధించండి. సత్యం కాని ఏ పనిని దేవుడు స్వీకరించడని తెలుసుకోండి. దైవభీతికి మూలమైనదే మంచిపని. దైవభీతికి మూలం కానిది ఏ పనైనా వ్యర్థమే. మీరు పరిపరివిధములైన పరీక్షలను, బాధలను, దురదృష్టకరములైన పరిస్థితులను, మీ కంటే పూర్వం భరించినవారి వలెనే భరించండి. ఇది మీకు అనివార్యం. అందుకే తడబడకుండా ధైర్యంగా నిలబడండి. స్వర్గంతో మీకు విడదీయరాని సంబంధం వున్నంత కాలం ఈ భూమిలో మిమ్మల్ని ఎవ్వడూ ఏమి చేయలేడు. మీకేదైనా దుఃఖం కలిగితే దానికి కారణం మీ శత్రువులు కారు. మీరే. శత్రువులు మిమ్మల్ని అనేక విధాలుగా బాధిస్తారు. మీ కోరికలు తీరకుండా చేస్తారు. కాని మీరు హృదయభారంతో కృంగిపోకండి. తను నిర్దేశించిన మార్గంలో

నిశ్చలంగా ఉన్నదీ లేనిదీ పరీక్షించడానికి దేవుడు కష్టాలను కలిగిస్తాడు. దేవదూతలు కూడా మిమ్మల్ని స్వర్గంలో పొగడాలని అంటే అల్లాహ్ మార్గంలో కష్టపడండి. ఏ మాత్రం కుమిలి పోకుండా ఉత్సాహంతో కష్టాలను ఎదురించండి. విపత్తులు ఎదురైనప్పుడు దైవంతో ఏర్పడిన బంధాలను తెంచుకోకండి. మీరంతా దైవ ప్రేరితులు. కనుకనే గంభీరంగా నిష్కల్మషులై మంచి పనులు చేయండి. సమున్నత ప్రమాణాలను అందుకునే విధంగా సత్కార్యాచరణం చేయండి.

*(కష్తి నూహ్-రూహానీ ఖజాయిన్ సంపుటి: 19 పుట: 15)*

స్వర్గంలో మీరు దేవుని అనుగ్రహానికి పాత్రులు కావాలనుకంటే, మీరంతా ఏకం కండి. ఒక తల్లికి పుట్టిన వారి వలె, సోదరుల వలె ప్రవర్తించండి. తన సోదరుడు చేసిన పాపాలను మరచి పోగల వాడే ఉత్తముడు. క్షమాగుణం లేకుండా మొండిగా వ్యవహరించే వాని బ్రతుకు వ్యర్థం. మాతో అతనికి పోలికే లేదు. దైవ భీతిని కలిగి వుండండి. లేకుంటే దేవుని శాపానికి గురి అవుతారు. అతడు పవిత్రుడు. తనకు ప్రేమపాత్రులైన వారిని ఇతరులు అసూయ పడే విధంగా సంరక్షిస్తాడు. దుష్టుడు అతని సామీప్యాన్ని సంపాదించుకోలేడు. ధూర్తుడు అతన్ని సమీపించలేడు. దుర్జనుడు, విశ్వాసఘాతకుడు అతని సామీప్యాన్ని సంపాదించుకోలేడు. అతని పవిత్రమైన నామాన్ని నిలబెట్టడానికి ఎవడూ తన సర్వస్వాన్ని త్యాగం చెయ్యడానికి సంసిద్ధంగా వుంటాడో, మరి ఎవ్వడు కుక్కల్లాగా, చీమల్లాగా, రాబందుల్లాగా ప్రాపంచిక సుఃఖాల్లో మునిగిపోతాడో, మరి ఎవ్వడు ఐహిక సుఃఖాలకు లొంగిపోతాడో వాడు దేవుని సామీప్యాన్ని పొందలేడు. మలినమైన ప్రతి చూపు ఆ దేవున్ని అందుకోలేనంత దూరంగా వుంటుంది. ప్రతి మలినమైన హృదయం ఆ దేవున్ని తెలుసుకోలేదు. అతని కోసం ఎవ్వరూ బాధలు పడతారో వారు నరకాగ్ని నుంచి రక్షింపబడతారు. అతని కోసం గుర్తించిన వాడు చివరకు నవ్వుతాడు. ఐహిక బంధాలను అతని కోసం వదులుకొన్నవాడు అతన్ని కలుసుకుంటాడు. మీరు

హృదయపూర్వకంగా అల్లాహ్ స్నేహితులుగా వుండండి. నిర్మలమైన మనస్సుతో అనుక్షణం పెంపొందించుకుంటున్న ఉత్సాహంతో అతని సామీప్యం కోసం ప్రయత్నించండి. మీకు ఆధీనులై యున్న వారి పట్ల దయతో ప్రవర్తించండి. మీ భార్యల పట్ల, మీ కంటే తక్కువ అదృష్టమున్న సోదరులతో దయతో ప్రవర్తించండి. ఎందుకంటే స్వర్గంలో మీరు కూడ దయాపాత్రులౌతారు. మీరు అతని వారగుతే అతను మీ వాడగుతాడు.

*(కష్తి నూహ్-రూహాని ఖజాయిన్ సంపుటి:19 పుట:12,13)*

గర్వాన్ని వదిలిపెట్టమని నా జాతి వాళ్లను హెచ్చరిస్తున్నాను. ఎందుకంటే మహా మహిముడైన దేవునికి గర్వమంటే అసహ్యం. గర్వమంటే ఏమిటో మీకు పూర్తిగా తెలియక పోవచ్చు. నేను చెబుతాను తెలుసుకోండి. దేవుడు నాకిచ్చిన స్ఫూర్తితో తెలుపగలను. కావున తెలుసుకోండి.

ప్రతి వాడు తన సోదరున్ని హీనంగా చూస్తాడు. ఎందుకంటే తన్ను తాను ఎక్కువ తెలిసినవాడిగా ఎక్కువ బుద్ధిమంతునిగా, సర్వ గుణ సంపూర్ణునిగా భావించుకుంటాడు. ఇది గర్వితుని లక్షణం. వివేకానికి, విజ్ఞానానికి దేవుడే స్రోతస్సు అని గ్రహించక తనకేదో జ్ఞాన సంపత్తి వున్నదని భావిస్తాడు గర్వితుడు. అతని మేధను ధిక్కరించి అధిక జ్ఞానం ప్రసాదించక అతన్ని హీనంగా భావిస్తున్నవారికి దేవుడు ఔన్నత్యాన్ని ప్రసాదించే శక్తి కలవాడు కాడా? అదే విధంగా తన అధిక సంపత్తిని, తన ఉన్నత పదవిని చూసుకొని తన సోదరున్ని హీనంగా భావించే వాడు కూడా గర్వితుడే. తనకు ఈ పదవిని, ఈ వైభవాన్ని ప్రసాదించింది దేవుడేనన్న సత్యాన్ని కాదన్నవాడు కూడా గర్వితుడే. హఠాత్తుగా హీనాతిహీనమైన దౌర్భాగ్యాన్ని దేవుడు అతనికి కలిగించగలడని తాను హీనంగా భావిస్తున్న వానికి గొప్ప సంపత్తును, సౌభాగ్యాన్ని దేవుడు ప్రసాదించగలడని తెలుసుకోలేనివాడు అంధుడే. తన శరీర ఆరోగ్యాన్ని, తన సౌందర్యాన్నీ, తన అందాల చూపులను, తన శక్తి సామర్థ్యాలను చూసుకొని తన సోదరుణ్ణి తీక్షణంగా ఎగతాళి చేస్తూ, అర్థంలేని పేర్లతో

పిలుస్తూ, అంతటితో తృప్తిపడక తన సోదరుని శారీరకమైన దోషాలను ఎత్తిచూపుతూ ప్రవర్తించే వాడు గర్వితుడే. దేవుడున్నాడన్న విషయం తెలియక హఠాత్తుగా తనకు శారీరక దోషాలను కలిగించి తన సోదరుని కంటే హీనంగా తనను మార్చివేయగలడన్న సంగతి తనకు తెలియని కారణాన మిడిసిపడుతూ ఉంటాడు.

*(నుజూలుల్ మసీహ్-రూహాని ఖజాయిన్*
*సంపుటి:18 పుట:402)*

దుష్టంగా ఆలోచించడం, ఇతరులు చేస్తున్న పనులకు దోషాలు అంటగట్టడం, అనారోగ్యకరమైన, నిరర్ధకమైన ధోరణి. ఇది మనిషి విశ్వాసాన్ని, సత్యచరణాన్ని గడ్డిపోచను మహాగ్నిజ్వాల వలె కాల్చివేస్తుంది. ఈ విధమైన రోగంతో పీడితులవుతున్నవారు తమ దుష్టప్రయత్నాలతో దేవుని ప్రవక్తలను పరిహసిస్తే దేవుడు వాళ్లకు శత్రువై తన ప్రవక్తలను రక్షించుకోవడానికి ఉద్యుక్తుడౌతాడు. తనకు ప్రీతిపాత్రులైనవారి గౌరవాన్ని నిరుపమానమైన ప్రేమతో కాపాడుకుంటాడు. అందరికి అసూయ కలిగే విధంగా రక్షించుకుంటాడు. నాకు అపకీర్తి కలిగినప్పుడు, నాకు గిట్టనివారు అనేక బాధలు పెట్టినప్పుడు ఇదే అభిమానంతో దేవుడు నన్ను సంరక్షించినాడు.

*(అల్ వసియ్యత్ అధోదీపిక-రూహాని ఖజాయిన్*
*సంపుటి:20 పుట :317)*

ఇతరుల పట్ల దుష్టంగా ఆలోచించే అలవాటు వ్యక్తిలోని విశ్వాసాన్ని నాశనం చేస్తుందని మీకు నమ్మకంగా చెబుతున్నాను. మిత్రులనే శత్రువులుగా మార్చేస్తుందని చెబుతున్నాను. సిద్దీఖ్ (ఖుర్ఆన్‌లో ప్రవక్తల తరువాత ఉన్నతులుగా పేర్కొనబడినవారు) శుభ లక్షణాలను తనకు అబ్బాలని కోరుకునేవాడు ఇతరుల పట్ల దుష్టంగా ఆలోచించడం మానివేయాలె. నిరంతరంగా ఇతరుల పట్ల దుష్టంగా ఆలోచించే వాడు పశ్చాత్తప్తుడై, దేవుణ్ణి క్షమాభిక్ష కోరుతూ, పదేపదే ప్రార్థనలు చేస్తూ

క్షమాభిక్షను కోరుతూ, ప్రమాదకరమైన పర్యవసనాల నుంచి తనను రక్షించమని వేడుకోవాలె. ఆధ్యాత్మిక జీవనంలో కలిగే ఈ దుఃఖకరమైన పరిణామాన్ని చులకనగా తీసుకోవడానికి వీలులేదు. ఇది అతి ప్రమాదకరమైన రోగం. దీనికి గురి అయినవాడు అనతికాలంలోనే నాశనమైపోతాడు.

*(మల్ఫూజాత్ సంపుటి: 1 పుట: 372)*

పవిత్రాత్మ లక్షణాలు అబ్బాలంటే మీరు ఇతరుల పట్ల సమవేదనతో ప్రవర్తించండి. నిర్మల హృదయంతో ప్రవర్తించండి. పవిత్రమైన ఆత్మ లేనిదే సత్యాచరణం సాధ్యం కాదన్నది జ్ఞాపకం ఉంచుకోండి. మీలోని పాశవిక కామ్యాలను వదులుకోండి. అల్లాహ్‌కు ప్రీతిపాత్రమైన మార్గంలో నడువండి. ఆ మార్గం ఇరుకైనదే. కష్టాలతో కూడినదే. దేవుని మార్గం నుంచి మిమ్మల్ని తప్పించే ప్రాపంచిక సౌఖ్యాలకు అర్రులు చాచడం మానండి. దేవుని కోపానికి గురి అయ్యే సుఃఖం కంటే అతనికి తృప్తిని కలిగించే కష్టమే ఉత్తమం. దేవునికి సంతోషాన్ని కలిగించే ఓటమి కంటే అతని తృప్తికి పాత్రం కాని విజయం నిరర్థకం. అల్లాహ్ కోపానికి గురిచేసే ప్రేమలను వదిలిపెట్టండి. నిర్మలమైన హృదయాలతో మీరు అతని వద్దకు చేరుకోండి. అన్నివిధాల మీకు అతడు సహాయం చేస్తాడు. ఏ శత్రువు కూడా మీకు హాని కలిగించలేడు.

*(అల్ వసియ్యత్-రూహాని ఖజయిన్ సంపుటి: 20 పుట: 307)*

ధర్మ పరిధానం పవిత్ర ఖుర్‌ఆన్‌లోని మాట. ఆధ్యాత్మిక సౌందర్యం, ఆధ్యాత్మిక కాలంకరణం ధర్మము వల్లనే సాధ్యమవుతుందని ఇది సూచిస్తున్నది. ధర్మం అంటే మనిషి తన యోగ్యతకు అనుకూలంగా, మతం పట్ల, దైవం పట్ల ఉన్న బాధ్యతలను పవిత్ర కర్తవ్యాలుగా భావించి నిర్వహించడం. తన సోదర మానవుల పట్ల పరిపూర్ణమైన ప్రేమాదరాలతో ప్రవర్తిస్తూ, అది దేవుడు తనకు విధించిన బాధ్యతగా నమ్మి కృషిచేయడం. ధర్మమార్గంలోని ప్రతి సూక్ష్మాంశాన్ని సాధ్యమైనంత మేరకు తన శక్తి

సామర్థ్యాలను వినియోగించి అనుసరించడం.

*(బరాహీనె అహ్మదియ్య భాగం 5-రూహానీ ఖజాయిన్ సంపుటి:21 పుట:210)*

## అహ్మదియ్య సంఘ భవిష్యత్తు

అల్లాహ్ అనుగ్రహంతో నేను సత్యాన్ని అనుసరిస్తున్నానని పరిపూర్ణ విశ్వాసంతో దృఢమైన బుద్ధితో ప్రకటిస్తున్నాను. ఈ ఉద్యమంలో విజయాన్ని సాధిస్తున్నాను. నేను కనుగొన్న సత్యమే సకల ప్రపంచాన్ని ఆవరిస్తుందని నా దూరదృష్టి చెబుతున్నది. మారు మ్రోగే విజయం నాకు లభించే కాలం దగ్గరలోనే వుంది. ఎందుకంటే నేనన్నదానికి అనుకూలంగా మరొక ధ్వని అనుసరిస్తుంది. నేను చేస్తున్న పనికి అనుకూలంగా మరొక హస్తం పని చేస్తుంది. ఇది లోకానికి తెలియదు కాని నాకు కనబడుతున్నది. నాలో దైవవాణి ప్రసరిస్తున్నది. సజీవంగా పలుకుతున్నది. స్వర్గంలో జరిగిన తిరుగుబాటు ఒక పిడికెడు మట్టిని ఆటబోమ్మగా మలచి దాని చేష్టలకు దేవునినే కర్తగా చేసింది. పశ్చాత్తాప ద్వారాలను మూయనివారు నేను నా ప్రయత్నం వల్లనే రాలేదని తెలుసుకోగలుగుతారు. ఒక యదార్థ మానవుణ్ణి గుర్తించే శక్తి వారి కన్నులకున్నదా ? దైవ సందేశాన్ని గుర్తించి తెలుసుకోలేని వారు సజీవులని నమ్మవచ్చా ?

*(ఇజాల ఔహామ్-రూహానీ ఖజాయిన్ సంపుటి:3 పుట:403)*

ఇది దేవుడు స్వయంగా తన హస్తాలతో నాటిన వృక్షం అని తెలుసుకోండి. దానిని అతడు ఎప్పుడూ నిష్ఫలం కానివ్వడు. ఇది ఫలవంతం అయ్యేదాకా అతనికి తృప్తి కలుగదు. దీనికి నీరు అందేటట్లు దీన్ని కాపాడే కంచెను ఏర్పాటు చేస్తాడు. అదే విధంగా దేవుడు నా అనుచరులకు అభ్యుదయాన్ని, సౌభాగ్యాన్నీ ప్రసాదిస్తాడు. దీని వినాశనానికి మేరేమైనా తక్కువ ప్రయత్నించినారా ? ఇది ఒక మనిషి చేసిన పని అయి వుంటే ఆ వృక్షం ఎన్నడో కూలిపోయి వుండేది. నామరూపాలు లేకుండా నాశనం అయిపోయేది.

*(అంజామె ఆథం-రూహానీ ఖజాయిన్ సంపుటి:11 పుట:64)*

## అంతిమ విజయం

క్రైస్తవ మతమే చివరకు ప్రపంచమంతా వ్యాపిస్తుందని లేదా బౌద్ధమతమే ప్రబలమవుతుందని ప్రపంచ ప్రజలకు తోచవచ్చు. కాని ఈ విషయంలో వారి ఆలోచన పూర్తిగా దోషయుక్తం. స్వర్గంలో జరిగిన నిర్ణయానికి విరుద్ధంగా ఈ భూమిలో ఏది జరగదని తెలుసుకోండి. ఇస్లాం మతమే చివరకు గెలుస్తుందని ప్రజా హృదయాలను జయిస్తుందని నాకు దేవుడు తెలిపినాడు.

*(బరాహీనె అహ్మదియ్య భాగం 5-రూహానీ ఖాయిన్ సంపుటి: 21 పుట: 427)*

## ఆత్మ

శరీరం ఆత్మకు తల్లి అని పరిశోధనల వల్ల తేలింది. గర్భవతి అయిన స్త్రీ శరీర గర్భంలో ఆత్మ ఎక్కడి నుంచో ఊడిపడదు. స్వతస్సిద్ధంగా వీర్యంలోనే ఉండే ఒక కాంతి. భౌతిక వికాసంతో ఈ కాంతి వికసిస్తుంది. పవిత్రమైన జ్ఞానం మనకీ అంశాన్ని తెలియజేస్తున్నది.

ثُمَّ أَنْشَأْنَاهُ خَلْقًا آخَرَ فَتَبَارَكَ اللهُ أَحْسَنُ الْخَالِقِيْنَ

(అల్ ముమినూన్: 15)

గర్భంలో ఏర్పడిన శరీరం ఒక క్రొత్త సృష్టి రూపాన్ని ధరించి, క్రొత్త ఉనికిని సంపాదించుకుంటుంది. దానినే ఆత్మ అంటారు. నిజానికి దేవుడు ఎన్నో అనుగ్రహాలకు స్రోతస్సు మరి అతని వంటి సృష్టికర్త మరొకడు లేనే లేదని ఖుర్ఆన్ చెబుతున్నది.

*(ఇస్లామి ఉసూల్‌కి ఫిలాసఫీ-రూహానీ ఖజాయిన్ సంపుటి: 10 పుట: 321)*

నీరు లేకుండా తోట వికసించనట్లే సత్కర్మలు చెయ్యని మతం వికసించదు. సత్కార్యాచరణ లేని మతానికి అర్థం లేదు. అదే విధంగా మతంలో విశ్వాసం లేని మంచి పనులకు కూడా అర్థం ఉండదు. మన విశ్వాసం, మన సత్కార్యాల ప్రతిఫలమే స్వర్గం. ఇదేదో మనిషికి ఎక్కడి

నుంచో తెలియక వచ్చేదికాదు. అది అతనిలోనే పుట్టుకొస్తుంది. ప్రతి మనిషి స్వర్గం అతడు నమ్ముతున్న మతం, అతడు చేస్తున్న మంచి పనుల నుంచే పుట్టుకొస్తుంది. అతడు తన జీవితంలోనే స్వర్గానుభూతిని పొందగలుగుతాడు.

*(ఇస్లామి ఉసూల్‌కి ఫిలాసఫీ–రూహానీ ఖజాయిన్*
*సంపుటి:10 పుట :390)*

## మృత్యువు అనంతరం జీవనం

మరణం తరువాత ప్రతి జీవుడు ఒక విధమైర శరీరాన్ని పొందుతాడు. సుఃఖ దుఃఖాల జ్ఞానానికి అది అత్యావశ్యకం అన్న ఉత్తమ సిద్ధాంతాన్ని ఇస్లాం ప్రతిపాదించింది. ఆ శరీర నిర్మాణానికి ఏ పదార్థం అవసరమో మనము సరిగ్గా వర్ణించి చెప్పలేము. అయితే ఈ భౌతిక దేహం మాత్రం ఉనికిని కోల్పోతుంది. గోరీలో శరీరం తిరిగి ప్రాణం పోసుకుంటుందని ఎవరూ అనలేరు. ఈ శరీరాన్ని పూడ్చేస్తారు. చాలా సందర్భాలలో ఈ మృత శరీరాలను ప్రదర్శనశాలల్లో భద్రపరుస్తారు. లేదా గోరీలు లేకుండానే వాటిని చాలా కాలం వరకూ కాపాడుతూ ఉంటారు. ఈ మృత శరీరమే మళ్ళీ జీవిస్తే ప్రజల దృష్టికి వచ్చివుండేది. అయినా మృత శరీరం జీవించడమనే అంశం ఖుర్‌ఆన్‌ను అధ్యయనం చేస్తే తెలుస్తుంది. అందుకే మృతులు మళ్లి సజీవులౌతారని నమ్మవలసి వస్తుంది. ఇట్లా తిరిగి జీవాన్ని పొందిన శరీరాలను మనం చూడలేము. అట్లా ఏర్పడిన ఆ దైవ శరీరం ఈ భౌతిక శరీరంలోని అతి పరిశుద్ధమైన అంశాలతో ఏర్పడుతూ ఉండవచ్చు. ఆ దివ్య రూపాన్ని పొందిన శరీరం మానవుని లక్షణాలను సంతరించుకుంటుంది. ఎందుకంటే ఈ నూతన శరీరం ఆకాశతత్వానికి సంబంధించినది గానూ, అరుదు గానూ, విస్తృతం గానూ అనేక విధాలుగా సందర్శనయోగ్యం గానూ ఉంటుంది.

*(కితాబుల్ బరియ్యహ్–రూహానీ ఖజాయిన్*
*సంపుటి:13 పుట70,71)*

## ప్రపంచ మతాలు

నేను నమ్మిన అన్ని సిద్ధాంతాల కంటే దేవుడు నాకు స్వయంగా తెలిపిన సిద్ధాంతం ఒకటే వున్నది. అదేమంటే దేవుడు తన ప్రవక్తల ద్వారా తెలియజేసిన మతాల సారాన్ని అబద్ధమని ప్రకటించకుండా వుండటం. దేవుని ప్రవక్తల సందేశాలు ఈ విధంగా వుంటాయి. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల వారికి అవి అంగీకరింపదగినవిగా వుంటాయి. ఎన్నో సవాళ్లను ఎదర్కొని అవి చక్కగా పాతుకొని వున్నవి. కాల పరీక్షలకు నిలిచి కాల ప్రమాణానికి అనుసరణీయమైన సూత్రాలను సంపాదించుకున్నవి. నాకు దేవుడు తెలిపిన సిద్ధాంతం ప్రకారం ఈ మతాలన్నీ సత్యమైనవే. ఆ మతాల స్థాపకులందరూ నిజంగానే దేవుని ప్రవక్తలు.

*(తొహ్ఫ ఖైసరియ-రూహానీ ఖజాయిన్ సంపుటి:12 పుట:256)*

ఉత్తమమైన నైతిక ప్రవర్తనను జాతుల మధ్య సమన్వయాన్ని సాధించడానికి ఈ శాంతిదాయకమైన సిద్ధాంతం తోడ్పడుతుంది. ఆకర్షణీయమైనది. ఈ సిద్ధాంతం ప్రవక్తలందరిని నమ్మమంటుంది. వారు ఎక్కడ పుట్టినా ఇండియాలో కాని, పర్షియాలో కాని, చైనాలో కాని మరే ఇతర దేశాల్లో కాని పుట్టిన దేవుడు వారి హృదయాలను లక్షలాది ప్రజల ప్రేమకు ఆస్పదం చేసి, వారు స్థాపించిన మతాలు గట్టిగా పాతుకు పోయినవి.

*(తొహ్ఫ ఖైసరియ-రూహానీ ఖజాయిన్ సంపుటి:12 పుట:259)*

## పాపం

పాపం నిజానికి ఒక విషం. మానవుడు దేవునికి విధేయుడు కానప్పుడు, దేవుని ప్రేమకు అర్హుడు కానప్పుడు, దేవుని ధ్యానాన్ని కాదన్నప్పుడు ఇది పుట్టింది. నిర్మూలమైన వృక్షం మట్టి నుంచి జీవ శక్తిని గ్రహించనట్లే దేవుని ప్రేమను కోల్పోయిన మానవ హృదయం శక్తిహీనమై పోతుంది. వృక్షం క్రమంగా కృశించి నశించిపోతుంది. చెట్టు

ఎండిపోయినట్లే మానవుని హృదయం పాపానికి వశమవుతుంది. ఈ పరిస్థితి నుంచి తప్పుకోవడానికి ప్రకృతిలో మూడు పద్ధతులున్నవి. ఒకటి ప్రేమ. రెండు దేవుని క్షమాభిక్ష కోరడం. అంటే మూలం మట్టిని కరచుకొని ఉన్నంత కాలం చెట్టు పచ్చదనాన్ని ఆశించడం. మూడవ పద్ధతి తౌబహ్ (పశ్చత్తాపం) అంటే సత్ప్రవర్తనతో పాపాన్ని అణచివేస్తూ పరిపూర్ణమైన శరణాగత భావంతో దేవునికి అంకితం కావడం. కేవలం నోటి మాటతో తౌబహ్ సాధ్యం కాదు. సత్కార్యాచరణం వల్లనే తౌబహ్‌కు సమగ్రత చేకూరుతుంది. మంచి పనులన్నీ తౌబహ్‌ను సాధించడానికే.

*(సిరాజుద్దీన్ ఈసాయికే చార్ సవాలోఁకా జవాబ్-రూహాని ఖజాయిన్ సంపుటి:12 పుట:328,329)*

## మోక్షం

శిలువపై ప్రాణాలు అర్పించిన క్రీస్తు మోక్షాన్ని పొందినాడన్న బైబిల్ సిద్ధాంతాన్ని పవిత్ర ఖుర్‌ఆన్ ఒప్పుకోదు. పవిత్ర ఖుర్‌ఆన్‌లో క్రీస్తు దేవునికి సన్నిహితుడుగా దేవునికి ప్రీతిపాత్రుడుగా, దేవుని ప్రవక్తగా పేర్కొనబడిన ఒక మానవ మాత్రునిగానే భావింపబడినాడు.

మోక్షం కోసం ఒక పాపత్ముని పాపభారాన్ని, మరొక అమాయక జీవునికి బదలాయించ వచ్చునన్న సిద్ధాంతాన్ని ఖుర్‌ఆన్ అంగీకరించదు. ఎవరో ఒక అనామకునిపై పాపాన్ని రుద్దాలనే వాదాన్ని తర్కం కూడా అంగీకరించదు. ప్రపంచంలోని ప్రభుత్వాలు కూడా ఈ అభిప్రాయముతో ఏకీభవించవు. అయ్యో! మోక్షం విషయంలో క్రైస్తవులు చేసిన తప్పునే ఆర్యులు కూడా చేసినారు. వారు కూడా నిజాన్ని విడిచి పెట్టినారు. ఆర్య సిద్ధాంతం ప్రకారం పశ్చత్తాపం, క్షమాభిక్ష కోరడం, ఈ రెండూ పూర్తిగా అర్థం లేనివి. పునర్జన్మ శిక్షగా ఆర్య సిద్ధాంతం నిర్దేశించింది. ఎన్ని జన్మలెత్తినా పాపకర్మునికి మోక్షం కలగడం అసాధ్యమని ఆర్యుల విశ్వాసం.

*(చష్మయే మారిఫత్-రూహాని ఖజాయిన్ సంపుటి:23 పుట:414)*

# అల్లాహ్ ఆశయం కోసం తపస్సు (ధర్మ యుద్ధం)

ఇస్లాం నిర్బంధ పద్ధతిని ఎప్పుడూ పాటించలేదు. పవిత్ర ఖుర్‌ఆన్‌నూ 'హదీస్' గ్రంథాలనూ, చారిత్రక ఆధారాలనూ పరిశీలిస్తే, అధ్యయనం చేస్తే సావధానంగా వింటే ఇస్లాం మత ప్రచారానికి ఖడ్గ ప్రయోగాన్ని అనుమతిస్తుందన్న అపప్రధ ప్రచారం, సిగ్గు లేకుండా చేసిందని, నిరాధారమైనవనీ తెలిసి పోతుంది. నిజానికి ఇది పవిత్ర ఖుర్‌ఆన్‌ను అధ్యయనం చెయ్యనివాళ్లు, ఇస్లాం చారిత్రక ఆధారాలను నిష్పాక్షికంగా పరిశీలించని వారు అనుకుంటున్న మాట. ఇంతే కాదు. కొందరు అబద్ధాలనూ, నిరాధారమైన అంశాలనూ కల్పించి ప్రచారం చేస్తున్నారు. సత్యాన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాస వున్న వాళ్లందరికీ ఈ మోసాల మూలంగానే యదార్థం తెలిసిపోతుంది. ఏ మతం పవిత్ర గ్రంథంలో నిర్బంధ పద్ధతిని ప్రత్యేకంగా నిషేధించిందో ఆ మతం నిర్బంధ పద్ధతి పట్ల ఎలా హర్షిస్తుంది ? మత ప్రచారంలో నిర్బంధానికి అవకాశం లేదని పవిత్ర గ్రంథం చెబుతున్నప్పుడు నిర్బంధ మతమని చెప్పడం కేవలం అన్యాయం. పవిత్ర ఖుర్‌ఆన్‌లోనే మత విషయంలో నిర్బంధం ఏమి లేదు అని చెప్పబడినది. ఇతరులపై బలాన్ని ప్రయోగించవద్దని పదమూడు సంవత్సరాలు రాత్రింబవళ్లు మక్కాలో తన అనుచరులతో చెడుకు బదులు చెడు చెయ్యవద్దనీ, సహించి క్షమించమని ఉద్ఘోషించిన మహా ప్రవక్తను, బల ప్రయోగాన్ని నిమ్మినవాడని ఎలా ఆరోపించగలం? అయితే శత్రువు ధూర్తత్వం మితిమీరి పోయినప్పుడు, తన చుట్టూ వున్న జనం ఇస్లాంనే నాశనం చెయ్యాలని సమకట్టినప్పుడు దేవుడు తనకు ప్రీతిపాత్రులనే సంరక్షిస్తాడు.

"కత్తి ఎత్తినవాడు కత్తి వల్లనే నశిస్తాడు"

పవిత్ర ఖుర్‌ఆన్‌లోని لَآ اِكْرَاهَ فِي الدِّيْنِ (అల్ బఖరహ్: 257)

ఆదేశానుసారము మతంలో నిర్బంధాన్ని ఏ విధంగానూ అనుమతించ లేదు. పవిత్రుడైన మన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన అనుచరుల హృదయాలను ఆకట్టుకోవడానికి మతాంతరులైన వారిని జయించడానికి కత్తిని ఉపయోగించి వుంటే ఇస్లాం మతాన్ని ప్రగాఢంగా నమ్మినవారు తమకు కష్టాలూ, పరీక్షలూ ఎదురైనప్పుడు నిజాయితీతో సహించి వుండే వారు కాదు. మన యజమాని ముహమ్మద్ అనుచరుల విశ్వాసాన్ని గూర్చి కాని, పవిత్రుడైన ప్రవక్త విశ్వాసాన్ని గూర్చి కాని మనమేమి వ్యాఖ్యానించనక్కర లేదు. ఇతర జాతుల చరిత్రలలో, ఇస్లాం మత విశ్వాసం వున్నవాళ్లు ప్రదర్శించిన నమ్మకానికీ, సత్ ప్రవర్తనకూ సరియైన దృష్టాంతాలే లేవు. మహితాత్ముడూ పవిత్రుడూ అయిన ముహమ్మద్ (అల్లాహ్ అతనికి శాంతినీ, ఆశీస్సులనూ ప్రసాదించుగాక) సమక్షంలో ఆయన సహచరులు ప్రదర్శించిన ఆర్జవం ఎవడూ ప్రదర్శించలేదు. ఎవని హృదయం విశ్వాస కాంతులతో వెలుగదో అతడు సత్యపథంపై పయనించలేదు. అందుకే ఇస్లాంలో నిర్బంధ పద్ధతి నిర్వహించవలసిన పాత్రకు తావే లేదు.

*(మసీహ్ హిందుస్తాన్ మేఁ-రూహాని ఖజాయిన్*
*సంపుటి:15 పుట:11,12)*

ఇస్లాం మత ప్రచారానికి ముస్లిములు ఎన్నడూ బల ప్రయోగం చెయ్యలేదు. ఇస్లాం అన్ని సందర్భాల్లోనూ ఉత్తమ లక్షణాలతోనే వికసించింది. తాము ముస్లిములమని అనుకుంటున్న వారందరూ ఇస్లాం మత ప్రచారానికి బల ప్రయోగం అవసరమనుకుంటే, వాళ్లకు వివేకం లేదనీ, తరతరాల నుంచి వస్తున్న ఇస్లాం ఉత్తమ లక్షణాలతో వారికి పరిచయం లేదని చెప్పవలసి వస్తుంది.

*(తిర్యాఖుల్ ఖులూబ్ అధోదీపిక-రూహాని ఖజాయిన్*
*సంపుటి 15 పుట 167)*

## ప్రార్థనలు

అల్లాహ్ ఆశీస్సులు అందిస్తూ మన ప్రార్థనలను స్వీకరిస్తాడు. హృదయం చైతన్యదీపమై ప్రకాశిస్తుంది. అల్లాహ్ స్వీకృతికి ప్రార్థన యోగ్యం కాని పక్షంలో దేవుని వైపు ఉన్ముఖమయ్యే చిత్తశాంతి లోపిస్తుంది. ఎంత ప్రయత్నం చేసినా హృదయం సంసిద్ధం కాదు. ఎందుకంటే కొన్ని వేళల్లో దేవుడు తమ అనుగ్రహాన్ని ప్రసాదిస్తాడు. మరి కొన్ని వేళల్లో తన దాసుల ప్రార్థనలను స్వీకరిస్తాడు.

అందుకే దేవుడు స్వీకరిస్తున్న లక్షణాలు నాకు కనిపించకపోతే నా ప్రార్థనలను ఒప్పుకుంటున్నాడన్న ఆశ నాకు వుండదు. అలాంటి వేళల్లో నేను మహానందంతో నా ప్రభువు ఇచ్చకు లొంగిపోతాను. ఈ లొంగుబాటు నా ప్రార్థన స్వీకృతి కంటె గొప్పదని భావిస్తాను. నిజానికి ఈ లొంగుబాటు వల్ల కలిగే ఫలితాలూ, లభించే ఆశీస్సులూ చాలా గొప్పవి.

*(మల్ఫూజాత్ సంపుటి:1 పుట:460)*

## మానవజాతి పట్ల దయ

సర్వ మానవజాతిని హృదయపూర్వకంగా దయాసహితంగా ప్రేమించాలన్న సిద్ధాంతానికి మనం కట్టుబడి వున్నాము. ఒక పొరుగువాడైన హిందువు ఇల్లు కాలిపోతుంటే ముందుకు వచ్చి ఆ మంటను ఆర్పడానికి ప్రయత్నించని వానిని నేను నిజంగా నా వాడిగా గుర్తించను. ఎవరైనా ఒక క్రైస్తవుణ్ణి చంపడానికి ప్రయత్నం చేయు చున్నప్పుడు నా అనుయాయుల్లో ఎవరైనా రక్షించే ప్రయత్నం చేయకపోతే వాడు నావాడు కాడని నేను నిజముగానే ప్రకటిస్తున్నాను.

*(సిరాజె మునీర్-రూహానీ ఖజాయిన్ సంపుటి:12 పుట:28)*

ముస్లిములను, క్రైస్తవులను, హిందువులను, ఆర్యులను అందరిని ఉద్దేశించి నాకు శత్రువులు ప్రపంచంలో లేరని ప్రకటిస్తున్నాను. ఒక

దయాహృదయురాలైన తల్లి తన పిల్లలను ఎలా (పేమిస్తుందో నేను మానవ జాతిని అలా (పేమిస్తాను. సత్యాన్ని హత్య చేసే బూటకపు సిద్ధాంతాలకు నేను శ(తువును. అసత్యమును నిరాకరించడమే నా సిద్ధాంతం. యదార్థమైన దేవతలను ఆరాధించని వారిని, దోషాచరులను, దురాచారులను, అన్యాయాన్ని, అవినీతిని నేను నిరసిస్తాను.

*(అర్బయీన్ భాగం 1-రూహాని ఖజాయిన్ సంపుటి:17 పుట:344)*

## దేవదూతలు

మానవుని విద్యావికాసాలకూ, యావద్విశ్వ (క్రమ పురోగతికీ, దేవునికీ అతని సృష్టికీ మధ్యవర్తిత్వాన్ని నెరపే కొన్ని అంశాలు ఆవశ్యకములని పవి(త ఖుర్ఆన్‌ను గంభీరంగా అధ్యయనం చేసినవారికి తెలుస్తుంది. పవి(త ఖుర్ఆన్‌లో దేవదూతలకూ, స్వర్గంలో ఇతర వ్యక్తులకూ సన్నిహిత సంబంధాలుంటాయని సూచింపబడి యున్నది. వారిలో కొందరు (పత్యేకమైన యోగ్యతలు కలవారు. గాలి వీచేటట్లూ, వాన కురిసేటట్లూ చేయగలవారు. అదే విధంగా భూమిపైన దివ్య (పభావాలను వెదజల్లడానికి పంపబడిన దేవదూతలు కూడా వారిలో వున్నారు.

*(తౌజీహె మరాం-రూహాని ఖజాయిన్*
*సంపుటి:3 పుట:70)*

దేవదూతలు మానవుల కంటె విశిష్టతరమైన స్థాయికి చెందిన వారు కారని ఇస్లాం మతం చెబుతుంది. దేవదూతలు మానవుల కంటె గొప్ప భౌతిక, ఆధ్యాత్మిక విశిష్టతరమైన స్థాయికి చెందిన వారు కారని ఇస్లాం మతం చెబుతుంది. భౌతిక, ఆధ్యాత్మిక (పపంచాలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న కారణాన వారు (శేష్టులు కారని సూచింపబడినది. పవి(త ఖుర్ఆన్ మార్గదర్శనము మేరకు దేవదూతలు దాసుల వలె కొన్ని పనులు చేయడానికి వినియోగింపబడినారు.

*(తౌజీహె మరాం-రూహాని ఖజాయిన్*
*సంపుటి:3 పుట:74)*

దేవదూతల అవతరణం అంటే ఏమిటి ? అద్భుతంగా తోచవచ్చును. ఎవరికైనా, దేవుడు ఏర్పరచిన విధానాల ప్రకారం ఒక సందేశహరుడు లేక ప్రవక్త మానవజాతిని సంస్కరించడానికి అవతరిస్తాడు. గ్రహించగలిగే హృదయాలలో సన్మార్గ బీజాలు చల్లుతారు. అజ్ఞానాంధకారం, అవిశ్వాసం అంతరించే వరకు సుధర్మోషఃకాంతుల ప్రసారం జరిగే వరకు వారు అవతరిస్తూనే వుంటారు. పవిత్ర ఖుర్ఆన్‌లో

تَنَزَّلُ الْمَلَآئِكَةُ وَالرُّوحُ فِيهَا بِإِذْنِ رَبِّهِمْ مِنْ كُلِّ أَمْرٍ سَلَامٌ هِيَ حَتَّىٰ مَطْلَعِ الْفَجْرِ

(అల్ ఖద్ర్: 5,6) అనగా "తమ ప్రభువు ఆజ్ఞానుసారం దేవదూతలు, పవిత్రాత్మ దిగివస్తారు. ప్రతి విషయంలో దైవాంశతో ప్రవేశిస్తూ వుంటారు. ఇదంతా శాంతి, ఉషోదయం జరిగినంత వరకు జరుగును" అని చెప్పబడినది.

దైవ సందేశం ప్రకారం దైవకార్య నిర్వహణ కోసం ఒక మనిషి దేవుని ఆశీస్సులతో భూమి మీదకి అవతరించినప్పుడు దేవదూతల అవతరణ జరుగుతుంది. అప్పుడా మానవునికి దైవానుగ్రహం లభిస్తుంది.

*(ఫతహ్ ఇస్లాం అధోదీపిక-రూహాని ఖజాయిన్*
*సంపుటి:3 పుట:12)*

## యాజూజ్, మాజూజ్‌ల నిజస్వరూపం

అగ్నిని అనేక విధాలుగా ఉపయోగించుకునే సామర్థ్యం ఉన్న జాతి వాళ్ళు యాజూజ్, మాజూజ్‌లు అనబడేవారు. నిజానికి ఈ విషయంలో వాళ్ళు మార్గదర్శకులు. వాళ్ళ పేర్లే 'అజీజ్' అనే శబ్దం నుంచి పుట్టుకొచ్చినవి. 'అజీజ్' అంటే అగ్ని. వాళ్ళ ఆవిష్కరణలన్నీ అంటే ఓడలు, రైళ్లు, ఇతర యంత్రాలు అగ్ని వల్లనే పనిచేస్తాయి. వాళ్ళు తమ యుద్ధాల్లో అగ్ని ఆయుధాలనే ప్రయోగిస్తూ ఉంటారు. ప్రపంచంలోని అన్ని దేశాల కంటే, వాళ్ళు అగ్నినే ఉపయోగించుకుని ముందుకు వచ్చినారు. అందుకే వాళ్లను యాజూజ్, మాజూజ్‌లు అంటారు. వాళ్లు ఐరోపా జాతుల వాళ్లని, అగ్నిని ఉపయోగించే శాస్త్రంలో వాళ్లు ఆరితేరిన వాళ్లని విడిగా చెప్పవలసిన అవసరం ఏమి లేదు. ప్రాచీన మత గ్రంథాల్లో ఇస్రాయిలీ మత ప్రవక్తలకు

యాజూజ్ మాజూజ్‌లు అనే సంకేతాలే ఉన్నవి. ప్రాచీన రష్యాకు రాజధాని మాస్కో సైతం పేర్కొనబడి ఉన్నది. యాజూజ్ మాజూజ్‌ల యుగంలోనే దేవుడు నిర్దేశించిన ప్రవక్త మసీహ్ మౌవూద్ ఉదయించడం తథ్యం.

*(అయ్యాముస్సులహ్-రూహాని ఖజాయిన్ సంపుటి: 14 పుట: 424, 425)*

## కాంతి ఋతువు

ఒక ఋతువులో ఒక ఫలం వచ్చునట్లు మీరు చూచినట్లే, రావలసిన సమయంలోనే కాంతి వస్తుంది. దాని ఆగమన సమయానికి ముందు ఆ కాంతిని ఎవ్వడూ తెప్పించలేడు. అది వస్తుంటే ఎవ్వరూ ఆపలేరు. వివాదాలూ, అభిప్రాయ భేదాలు ఉంటే ఉండవచ్చు. కాని చివరకు సత్యానికే జయం కలుగును. మనషికి గాని, ఆదం సంతానానికి గాని ఈ శక్తి లేదు. సర్వశక్తిమంతుడైన దేవుడే ఋతుచక్రాన్ని నడిపిస్తాడు. కాలాలను మారుస్తాడు. రాత్రి నుంచి పగలునూ, పగలు నుంచి రాత్రినీ సృష్టిస్తాడు. చీకటిని సృష్టించేదీ అతడే. కాని వెలుగును అతడు ఇష్టపడును. అతని ఇచ్ఛానుసారమే ఇది జరుగుతుంది. విగ్రహారాధనకు వ్యాపించే అవకాశమిచ్చును. కాని దైవ ఏకత్వమునే అతడు ప్రేమిస్తాడు. అతని వైభవమును మరొకరికి ఇచ్చుటను అతడు ఇష్టపడడు. మానవుడు పుట్టినప్పటి నుంచి గిట్టే వరకూ దేవుడు సమైక్య భావానికే కట్టుబడి ఉండటం మార్పులేని సిద్ధాంతం . సమైక్య భావం అంటే దేవుడు ఒకటేనన్న విశ్వాసం.

*(మసీహ్ హిందుస్తాన్‌మేఁ-రూహాని ఖజాయిన్ సంపుటి: 15 పు: 65)*

1. దేవా ! సర్వవస్తు నిర్మాతా. బాధలకు గురికాకుండా నన్ను రక్షించేవాడా! సర్వవరప్రదాతా, నా ప్రియతముడా! నా హితప్రదాతా! సంరక్షకా!.

2. అపార కరుణతో, అనుగ్రహంతో నన్ను నీవు ఎన్నుకొన్నావు. నీ

కొలువులో దాసులకు కొరత లేకుండెను.

3. స్నేహాన్ని ప్రదర్శించినవారే శత్రువులుగా మారినారు. కానీ నీవు ఎప్పుడూ నన్ను వదలలేదు, ఓ అవసరాలను తీర్చువాడా!.

4. ఓ ఆపత్కాల స్నేహితుడా! ఓ ప్రియతముడా! నీకెవ్వరూ సరిరారు. నా జీవితానికి నీవే శరణ్యానివి. నీవు నాకు చాలు. నీవు లేనిదే నేను లేను.

5. నీ అనుగ్రహమే లేకపోతే నేను ధూళిలో కలిసి పోయేవాణ్ణి. ఆ ధూళి ఎలా, ఎప్పుడు ఎగిరిపోయేదో అల్లాహ్‌కే తెలుసు.

6. నీవు చూపిన మార్గానికి నా జీవితం, నా శరీరం అంకితం కావాలని నా ఆకాంక్ష. నీవు ప్రేమించినట్లు ఎవ్వరూ ప్రేమించలేరు.

7. నీ దయ నీడలో తొలినాళ్ల నుండి నా బ్రతుకు గడిపినాను. స్తన్యపానం చేస్తున్న శిశువును ఒడిలోకి తీసుకున్నట్లు, నీవు నన్ను నీ ఒడిలోనికి తీసుకున్నావు.

8. నీలోని సౌశీల్యం మానవులలో మరెక్కడా చూడ లేదు. నీవు తప్ప కనికరించగల మరో స్నేహితున్ని చూడ లేదు.

9. ప్రజ్ఞ లేని వాడెవ్వడూ యోగ్యుడు కాడని ప్రజలంటున్నారు. ఆహా! ప్రజ్ఞ లేకుండానే నాకు నీ కొలువులో స్థానం లభించింది.

10. నిజానికి నాకు నీ అనుగ్రహాన్నీ, అభిమానాన్ని, అనంతంగా ప్రసాదించినావు. కాలాంతానికైనా ఈ నీ అనుగ్రహాభిమానాలను లెక్క కట్టలేను.

*(బరాహీనె అహ్మదియ్య భాగం 5-రూహానీ ఖజాయిన్ సంపుటి: 21 పుట: 127)*